
వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
మంగళవారం 14, మే 2024 | 16 పేజీలు


## ప్రతీ ఒక్కరు ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని సంరక్షించాలి

16 పేజీలో

**ఓటు హక్కు వినియోగించుకున్న కలెక్టర్ పి.ప్రావీణ్య**



*వరంగల్ కలెక్టరేట్, ప్రభాతవార్త:* ప్రపంచం లోనే అతిపెద్ద ప్రజాస్వామ్య ఎన్నికలో మనమంతా భాగస్వామ్యం కావాలని, ప్రతి ఒక్క ఓటరు ఓటు వేసి

# పోరాటాల గడ్డ ఎవరిదో అడ్డా!

వివరాలు 2 లో..





**గెలుపుపై ఎవరి ధీమా వారిదే !**

**అంతుచిక్కని ఓటరు నాడి**

**పాగా వేయాలని పట్టుదలతో కాంగ్రెస్**

**మోదీ ఇమేజ్‌తో గట్టెక్కే ప్రయత్నంలో బీజేపీ**

**సిట్టింగ్ స్థానం నిలబెట్టుకుంటామని బీఆర్ఎస్ నమ్మకం**

**మాదిగల, బీసీల ఓట్లే కీలకం**

**కోడి పందేలను మించిన ఎన్నికల బెట్టింగ్‌లు**

*వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :* విలక్షణ తీర్పుతో ప్రత్యేకత చాటుకునే పోరాటాల గడ్డ వరంగల్ ప్రజలు ఈ సారి ఎవరికి పట్టం కట్టాను న్నారనేది ఆసక్తికరంగా మారింది. రాష్ట్ర రాజకీయాలకు కేంద్రబిందువుగా ఉన్న వరంగల్‌పైన అన్ని పార్టీలు ప్రత్యేక దృష్టి సారించాయి. సోమవారం పార్లమెంట్ ఎన్నికలు ముగి యడంతో ఇప్పుడు వరంగల్ ప్రజలు ఎవరికి పట్టం కట్టనున్నారనేది ఉత్కంఠగా మారింది. విలక్షణ తీర్పుతో ప్రత్యేకత చాటుకున్న వరంగల్‌లో విజయదుందుభి మోగించేది ఎవరనే దానిపై జోరుగా చర్చ జరుగుతోంది. ఇందుకోసం కోడి పందేలను మించిన ఎన్నికల బెట్టింగ్‌లు జరుగుతున్నాయని సమాచారం. మూడు ప్రధాన పార్టీలు తక్కువేం కాదన్నట్లు వ్యవహ రించడంతో తాజాగా వరంగల్ రాజకీయం రక్తికట్టిస్తున్నాయి.

### రాజకీయ పార్టీలో గుబులు

వరంగల్ పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సోమవారం ముగిసింది. దీంతో ఓటరు తన మనోగతాన్ని ఈవీఎం లలో నిక్షిప్తం చేయడంతో రాజకీయపార్టీలో గుబులు పుట్టిస్తోంది. పోలింగ్ ఓటర్లు ఎవరికి ఓటేసారో తెలియకపోవడంతో ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు భయాందోళనకు గురువుతున్నారు. ఫలితాలు ఎలా ఎండబోతున్నాయో తెలియక, క్షేత్రస్థాయిలో పరిస్థితి అర్థం కాకపోవడంతో వారు జుట్టు పీకుంటున్నారు. వరంగల్ పార్లమెంట్ స్థానంలో మాదిగలు, బీసీల ఓట్లే కీలకం కానున్నాయి. ఓటర్లు ఎవరిని గెలిపిస్తారో..ఎవరిని ఓడిస్తారోననేదానిపై ఉత్కంఠ నెలకొంది.

### తండ్రి కడియం ఎఫెక్ట్ కావ్యపై..

ఆరు గ్యారెంటీల పథకాలతో ప్రజలను ప్రసన్న చేసుకునే పనిలో అధికార కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య ప్రచారం మొదలుపెట్టింది. కానీ, కడియం శ్రీహరి ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరడంపై హస్తంలో చిచ్చురేపింది. దీనికి తోడు కాంగ్రెస్‌లోని టీడీపీ బ్యాచ్ నాయకులు ఒకటైతున్నారని ప్రచారం జోరుగా జరగడంతో హస్తం పార్టీ నాయకులు అలర్ట్

2పేజీలో

# ఓటెత్తారు..!

*వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :* వరంగల్ పార్లమెంట్ పరిధిలో సోమవారం ఓట్ల పండుగ జరిగింది. ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల లోక్‌సభ పోలింగ్ నిర్వ హించారు. ఉదయం నుంచి ఓటర్లు బారులు తీరారు. ఎండల భయంతో తొందరగా ఓటేసి వెళ్దామన్నా ఆలోచనలతో పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. దీంతో చాలా ఓటింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరి కనిపించారు. పల్లె, పట్నం జనం పోలింగ్ కేంద్రాల వద్ద పోటెత్తింది. వరంగల్ లోక్‌సభ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల్లో 1,900 పోలింగ్ కేంద్రాలు



- ప్రశాంతంగా పార్లమెంట్ ఎన్నికలు
- వరంగల్ లోక్‌సభ బరిలో 42 మంది అభ్యర్థులు
- ఉదయం నుంచి క్యూ కట్టిన ఓటర్లు
- పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చిన జనం
- ఎండా రాకముందే ఓటేసిన వయోవృద్ధులు
- పలుచోట్ల పెద్ద ఎత్తున కనిపించిన క్యూ
- ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు
- అడుగడుగునా నిఘా కెమెరాల ఏర్పాటు
- సీసీ కెమెరాలతో వెబ్‌క్యాస్టింగ్ పరిశీలన
- జూన్ 4వ తేదీన ఫలితాల వెల్లడి..

16పేజీలో

# బైక్‌ను ఢీకొట్టిన ఆర్టీసీ గరుడ బస్సు





**ఘటనలో ముగ్గురు కుటుంబ సభ్యుల మృతి**

**మరో ముగ్గురికి తీవ్రగాయాలు**

**డ్రైవర్ నిర్లక్ష్యమే కారణం అంటున్న స్థానికులు**

*రఘునాథపల్లి, ప్రభాతవార్త :* ఆర్‌టీసీ గరుడ బస్సు బైక్‌ను ఢీకొట్టడంతో ముగ్గురు మృతిచెందగా మరో ముగ్గురు తీవ్రంగా గాయ పడిన సంఘటన రఘునాథపల్లి

# పోరాటాల గడ్డ..ఎవరిదో అడ్డా !

**మొదటి పేజీ తరువాయి :**

అలర్ట్ చేసి క్రాస్ ఓటింగ్ పాల్పడేలా ప్రోత్సహించినట్లు పార్టీ వర్గాలే చెప్పడం విశేషం. చాల వరకు పట్టణ ప్రాంతంలో 'హస్తం'కు చేయిచ్చారని తెలుస్తోంది.

**బలపడిన కమలం..**

గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఓటు బ్యాంక్ భారీగా పెరిగింది. ముఖ్యంగా వరంగల్, పరకాలలో రెండో స్థానంలో ఉండడంతో పాటు బీఆర్ఎస్ జిల్లా వరంగల్ జిల్లా అధ్యక్షుడు అరూరి రమేష్ బీజేపీ అభ్యర్థిగా నిలబడడంతో ఈసారి గెలుపు తథ్యమేనని ధీమాగా ఉన్నారు. చాలా మంది బీఆర్ఎస్ నేతలు బీజేపీలో చేరడంతో పాటు ప్రధాని మోదీ ఇమేజ్‌తో ఓరుగల్లుపై కాషాయ జెండా ఎగురవేస్తామని విశ్వాంతో ఉన్నారు.

**వలసలతో వాడిన గులాబీ..**

రాష్ట్రంలో అధికారాన్ని దూరమైన బీఆర్ఎస్.. నేతలు వరుసగా పార్టీని వీడుతుండడంతో డీలా పడింది. సిట్టింగ్ స్థానాన్ని తిరిగి కైవసం చేసుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేసింది. ఉద్యమ నాయకుడు సుధీర్‌కుమార్ సొంత ఇమేజ్ లేకపోవడంతో గెలుపుపై ప్రభావం చూపనుంది. పార్టీ సీనియర్ నాయకుల మధ్య సమన్వయం కొరవడిందని స్వయంగా బీఆర్ఎస్ నాయకులే అనుకోవడం గమనార్హం.

# ఓటెత్తారు !

**మొదటి పేజీ తరువాయి :**

ఏర్పాటు చేశారు. 8,685 మంది ఎన్నికల సిబ్బందిని నియమించారు. దివ్యాంగులు, వృద్ధులు, గర్భిణులు సులువుగా ఓటు హక్కును





వినియోగించేందుకు ప్రత్యే కంగా అన్ని ఏర్పాట్లు చేశారు. కాగా, వరంగల్ లోక్‌సభ బరిలో 42 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ఎన్నికల ఫలితాలు జూన్ 4వ తేదీన వెలువడనున్నాయి.

**ఓటేసిన ప్రముఖులు..**

పార్లమెంట్ ఎన్నికల్లో బరిలో ఉన్న పార్టీల అభ్యర్థులతో పాటు పలువురు రాజకీయ, వ్యాపార ప్రముఖులు తమ ఓటు హక్కును వినియో గించు కున్నారు. కాజీపేట ఫాతీమా నగర్‌లోని బిషప్‌బెరట స్కూల్‌లో బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్, హనుమకొండ జిల్లాలోని ముల్కనూరులో బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సుధీర్‌కుమార్, హనుమకొండ టీచర్స్ కాలనీ ఫేజ్-1లోని కమ్యూనిటీ హాల్‌లో కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యలు తమ కుటుంబ సభ్యులతో ఓటు హక్కును వినియోగించుకున్నారు. వరంగల్ కలెక్టర్ పి.











**స్టేషన్‌ఘన్‌పూర్‌లో అత్యధిక పోలింగ్**

వరంగల్ పార్లమెంట్ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ముగిశాయి. 1,900 పోలింగ్ కేంద్రాల నుంచి ఈవీఎంలను వరంగల్ ఏనుమాముల మార్కెట్‌లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించారు. ఇందులో సాయంత్రం 5 గంటలకు వరకు స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో 74.64 శాతం అధిక పోలింగ్ నమోదైంది. అత్యల్పంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో 47.00 శాతం నమోదైంది. అలాగే పాలకుర్తిలో 68.41, పరకాలలో 70.20, వరంగల్ తూర్పులో 59.43, వర్ధన్నపేటలో 66.43, భూపాలపల్లి నియోజకవర్గంలో 65.00 శాతం నమోదయిందని ఎన్నికలు అధికారులు తెలిపారు.

**వరంగల్(ఎస్సీ) :**

| నియోజకవర్గం | శాతం |
|---|---|
| స్టేషన్‌ఘన్‌పూర్(ఎస్సీ) | 74.64 |
| పాలకుర్తి | 68.41 |
| పరకాల | 70.20 |
| వరంగల్ పశ్చిమ | 47.00 |
| వరంగల్ తూర్పు | 59.43 |
| వర్ధన్నపేట | 66.43 |
| భూపాలపల్లి | 65.00 |

## కాలరాత్రిలో కరంటు మరమ్మతులు

**నిబద్ధతను చాటుకున్న విద్యుత్ అధికారులు**

**ఎన్నికలకు ఆటంకం లేకుండా మరమ్మతులు**

**అంతరాయం లేకుండా విద్యుత్ పునరుద్ధరణ**

**సిబ్బందిని అభినందించిన సిఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి**

**ములుగు, మే 13, ప్రభాతవార్త :** అత్యవసర పరిస్థితిలో ఎంతటి కష్టానికైనా వెనుకాడకుండా నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తారనడానికి విద్యుత్ అధికారులు, సిబ్బంది కృషి చేస్తారనడానికి సోమవారం ఉదయాన్నే ఎంతో శ్రమకోర్చి విద్యుత్ పునరుద్ధరించిన పరిస్థితే అద్దం పడుతుంది. నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ పరిధిలోని భూపాలపల్లి సర్కిల్, ములుగు డివిజన్ పరిధిలో ఆదివారం రాత్రి కురిసిన అకాల వర్షాల వలన ఈదురు గాలులకు చెట్లు లైన్‌ల పై పడి 33 కెవి ఫీడర్, 11 కెవి ఫీడర్ పరిధిలో 10 విద్యుత్ స్తంభాలు, 8 ఇన్సులేటర్లు దెబ్బతిని 9 విద్యుత్ లైన్‌లు తెగి కిందపడి విద్యుత్ అంతరాయం ఏర్పడింది. తెల్లారితే పార్లమెంట్ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో విద్యుత్ ఉన్నతాధికారుల ఆదేశం మేరకు విద్యుత్ పునరుద్ధరణ పనులు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి పరిస్థితిని చక్కదిద్ది ఎన్నికలకు ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా చర్యలు తీసుకున్నారు. సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ఆదేశం మేరకు భూపాలపల్లి ఎస్ఈ మల్సూర్ నాయక్, ములుగు డీఈ నాగేశ్వర్ రావు, ఏఈలు సిబ్బందితో కలిసి ఎంతో శ్రమకోర్చి ప్రతి ఒక్క విద్యుత్ ఉద్యోగి రాత్రంతా విధుల్లో ఉంటూ అహర్నిశలు కష్టపడి రాత్రికి రాత్రే విద్యుత్ లైన్‌లకు మరమ్మతులు చేపట్టి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. ఇంత కష్టపడి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించిన సిబ్బందిని సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి అభినందించారు. అకాల వర్షం కారణంగా ఏర్పడ్డ సమస్యను తెలుసుకున్న వరుణ్ రెడ్డి స్వయంగా కార్పోరేట్ కార్యాలయం నుండి లోడ్, విద్యుత్ సరఫరా మానిటరింగ్ చేస్తూ ప్రతి ఒక్క సర్కిల్ ఎస్ఈ, డీఈ లతో మాట్లాడి అనుక్షణం వారికి సలహాలు సూచనలు ఇస్తూ వారిలో ఆత్మస్థైర్యం నింపుతూ సార్వత్రిక ఎన్నికలకు విద్యుత్ సమస్య ఏర్పడకుండా చర్యలు తీసుకున్నారు. సీఎండీ స్వయంగా రాయపర్తి, వర్ధన్నపేట సబ్ స్టేషన్‌లకు వెళ్లి అక్కడ విద్యుత్ సరఫరాను పర్యవేక్షించి విద్యుత్ పునరుద్ధరణకు కృషి చేశారు. అనంతరం 132/33 కెవి పెద్ద నాగారం, 132/33 ఘన్‌పూర్ సబ్ స్టేషన్‌లకు వెళ్లి లోడ్ విద్యుత్ సరఫరా మానిటరింగ్ చేస్తూ, ఇంజనీర్లను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ , స్వీయ పర్యవేక్షణలో ఎంతటి విపత్తులైన తలెత్తితే తట్టుకునేలా అధికారులకు తర్ఫీదు ఇస్తూ వినియోగదారుల సేవే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కంకణ బద్ధులై అహర్నిశలు పనిచేస్తున్నారని అభినందించారు. విద్యుత్ సంబంధిత సమస్యలకు ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 18004250028 లేదా 1912 కు ఫోన్ చేయాలని సూచించారు.

## నిలిచిన ఓటింగ్

**-ఈవీఎం మొరాయించడంతో**

**గంట పాటు ఓటర్లు పడిగాపులు**

**-టెక్నీషన్ సరిచేయడంతో మొదలైన పోలింగ్**

*పరకాల, మే 13, ప్రభాతవార్త*

పరకాల పట్టణంలోని 55,60 పోలింగ్ బూత్‌లో సమస్య ఏర్పడింది. ఈవీఎం మొరాయించడంతో అధికారులు పోలింగ్ గంట సేపు నిలిపేశారు. ఈవీఎంలు మొరాయించడంతో దాదాపు గంట పాటు ఓటర్లు పోలింగ్ బూత్ వద్ద పడిగాపులు కాశారు. అక్కడే అందుబాటులో ఉన్న టెక్నిషియన్ ఈవీఎంను రిపేర్ చేయడంతో మళ్లీ పోలింగ్ మొదలైంది. ఈవీఎంలు మొరాయించిన విషయం తెలిసిన వెంటనే అక్కడికి ఓ టెక్నీషియన్‌ను పంపించినట్లు అధికారులు తెలిపారు.

# నియోజకవర్గంలో 64.90 శాతం పోలింగ్

**నోటు కోసం ఓటర్ మహాశయుల నిరీక్షణ**

**అసెంబ్లీ ఎన్నికలకు ఉన్నంత పట్టింపు లేదు**

**లోకల్ క్యాడర్‌లో ఉత్సాహం కరువు**

*పోచమ్మ మైదాన్, మే 13 ప్రభాతవార్త*


పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సోమవారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలో సాయంత్రం ఆరు గంటల వరకు నమోదైన పోలింగ్ 64.90 శాతంగా అధికారులు వెల్లడించారు. మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ శాతం 47.1 శాతం మత్రమే నమోదు కాగా సాయంత్రం ఒక్కసారిగా ఓటరు మహాశయులు పోలింగ్ కేంద్రాలకు పెద్దఎత్తున తరలి వచ్చారు. దీంతో పోలింగ్ శాతం భారీగా పెరిగిందని అధికారులు తెలిపారు.

**లోక్‌సభ ఎన్నికల్లో పంపిణీ అంతంత మాత్రమే**

అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేసిన రాజకీయ పార్టీలు వరంగల్ లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం మద్యం, మనీ అనుకున్న స్థాయిలో పంపిణీ చేయకపోవడం గమనార్హం. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో సుమారు ఒక్కో ఓటుకు వెయ్యి నుంచి రూ.2వేల వరకు అందుకున్న ఓటర్లు సోమవారం జరిగిన లోక్‌సభ ఎన్నికలకు రాజకీయ పార్టీలు డబ్బులు పంపిణీ చేయకపోవడంతో స్వయంగా లోకల్ నేతలకు ఫోన్లు చేసి వాకబు చేయడం కనిపించింది. ఓ పార్టీకి చెందిన నేతలు వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని కొన్ని ప్రాంతాల్లో రూ.200 మాత్రమే ఇచ్చారని వరంగల్ తూర్పులో రూ.300 ఇచ్చారంటూ అసంతృప్తి వ్యక్తం చేయగా, మరోపార్టీ వర్గాలు మాత్రం అదివారం రాత్రి వరకు కూడా ఇదిగో, అదిగో అని చివరకు తమకు డబ్బులు అంద జేయలేదని వా పోవడం గమనర్హాం. మరో రాజకీయ పార్టీ నేతలే ఏకంగా పార్టీ ఫండ్‌ను మాయం చేశారనే ఆరోపణలు వచ్చాయి. ఆదివారం రాత్రి వరకు డబ్బులు నియోజకవర్గాల్లో పంపిణీ చేపట్టలేదని సమాచారం.

**అసెంబ్లీ ఎన్నికలకు, లోక్‌సభ ఎన్నికలకు ఎంతతేడా**

అసెంబ్లీ ఎన్నికల్లో డబ్బులు కట్టలు తెంచుకోగా మద్యం ఏరులై పారింది. అయితే అందుకు పూర్తి భిన్నంగా వరంగల్ లోక్‌సభ నియోజకవర్గాల ఎన్నికల్లో పరిస్థితులు తారుమారు కావడం గమనర్హాం. లోక్‌సభ ఎన్నికల్లో మద్యం పంపిణీ మచ్చుకైనా కనిపించకపోగా, మనీ పంపిణీ మాత్రం ఓటుకు గరిష్టంగా రూ.500 లోపే ఓ జాతీయ రాజకీయ పార్టీ మాత్రమే పంపిణీ చేసినట్టుగా సమా చారం. ఎంతోకొంత డబ్బు తమకు లాభి స్తుందేమోనని వారి ఆశలకు రాజకీయ పార్టీల ఆధినాయకత్వాలు గండి కొట్టినట్టు కనపడుతోంది.



From
...b. P.Pravinya, I.A.S.,
...eturning Officer,
...-Warangal (SC) PC &
...llector, Warangal.

...e Chief Electoral Officer, Telangana State, Hyderabad.

...age No.H2/801/2024 Date:13.05.2024

GENERAL ELECTIONS TO HOUSE OF PEOPLE (LOK SABHA), 2024 - 15-WARANG... PARLIAMENTARY CONSTITUENCY (.) PERCENTAGE OF POLLING UP TO 5.00 PM

| Sl. No. | No & Name of the Assembly Segment | Percentage of Polling |
|---|---|---|
| 1 | 99-Ghanpur Station (SC) | 74.64% |
| 2 | 100-Palakurthi | 68.41% |
| 3 | 104-Parkal | 70.20% |
| 4 | 105-Warangal West | 47.00% |
| 5 | 106-Warangal East | 59.43% |
| 6 | 107-Wardhannapet (SC) | 66.43% |
| 7 | 108-Bhupalpalle | 65.00% |
| | Total PC Percentage: | 64.08% |

| DETAILS OF INCIDENTS: | NIL |
|---|---|

Returning Officer
15-Warangal (SC) PC
District Collector, Wara...

# ప్రశాంతంగా పోలింగ్

## మండల కేంద్రంలో 69 శాతం పోలింగ్ నమోదు

ఏటూర్‌నాగారం, మే 13, (ప్రభాతవార్త):



పార్లమెంట్ ఎన్నికలు మండల కేంద్రంలో సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. ఏటూర్‌నాగారం మండల కేంద్రంలో 69 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. ఉదయం 7. గంటలకు మందకోడిగా ప్రారంభమైన పోలింగ్ క్రమేపి పుంజుకొని సాయంత్రం 4. గంటల వరకు 69 శాతం పోలింగ్ నమోదైంది. ఏజెన్సీ ప్రాంతం కావడంతో ఏటూర్‌నాగారంలో సాయంత్రం 4. గంటల వరకే పోలింగ్ ప్రక్రియ నిర్వహించడం జరిగింది. పోలింగ్ కేంద్రాల వద్ద పలువురు వయో వృద్ధులను పోలీసులు, పోలింగ్ సిబ్బంది ఓ ట్లు వేసేందుకు వారికి



సహకరించారు. ఈ సందర్భంగా పలువురు పోలీస్ సిబ్బందిని అభినందించారు. సాయంత్రం 4. గంటల తరువాత వచ్చిన ఓటర్లను అధికారులు అనుమతించకపోవడంతో పలువురు నిరాశగా వెనుదిరిగారు. మండల కేంద్రంలో పోలింగ్ బూత్‌ల వారిగా నమోదైన ఓట్ల వివరాలు..... బూత్ నెంబర్ 45 లో 846 ఓట్లకు గాను 688 ఓట్లు పోలయ్యాయి. 46వ బూత్ నెంబర్‌లో 898 మందికి గాను 598 ఓట్లు పోలయ్యాయి. 47వ బూత్ నెంబర్‌లో 855 గాను పురుష 565 ఓట్లు పోలయ్యాయి. 48వ బూత్ నెంబర్‌లో 953 ఓట్లకు 612 పోలయ్యాయి. బూత్ నెంబర్ 49లో 908 ఓట్లకు 635 ఓట్లు పోలయ్యాయి. 50వ బూత్‌లో 1273 ఓట్లకు 785 ఓట్లు పోలయ్యాయి. 51వ బూత్‌లో 1273 ఓట్లకు గాను 803 ఓట్లుపోలయ్యాయి. 194వ బూత్‌లో 924 ఓటర్లకు 698 ఓట్లు పోలయ్యాయి. 195వ బూత్‌లో 729గాను 592 ఓట్లు పోలయ్యాయి. 196వ బూత్‌లో 1205 ఓట్లకు గాను 880ఓట్లు పోలయ్యాయని అధికారులు వెల్లడించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు




# ప్రశాంతంగా పార్లమెంటు ఎన్నికలు

ప్రభాతవార్త కన్నాయిగూడెం



మండలంలో 14 పోలింగ్ కేంద్రలలో పార్లమెంటు ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటలు జరగకుండా ప్రశాంతంగా ముగిసినాయి. మండలంలో 14 పోలింగ్ కేంద్రాలలో 73.51శాతంగా ఓటుశాతం నమోదు అయ్యింది. మండలంలో పార్లమెంటు ఎన్నికలలో మండల ప్రజలు, యువకులు, వృద్దులు, అధిక సంఖ్యలో ఓటును వినియోగించుకున్నారు.

# ఓటుకు నోటు తగ్గడంతో పడిపోయిన ఓటింగ్

సంగెం, మే 13, (ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్రంలో గత నవంబర్ నెలలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఓటుకు అత్యదికంగా ధర 1000 నుండి 1500 ధర పలకడముతో ఓటింగ్ శాతము రాష్ట్రంలో 61.60శాతం పోలింగ్ కాగా వరంగల్ జిల్లాలోని పరికాల నియోజకవర్గంలో 82 శాతం ఓటు ఫ్లోటింగ్ పెరిగింది. ఈ సారి ఎంపీ ఎలక్షన్‌లో పరికాల నియోజకవర్గంలో ఓటుకు రేటు రెండు వందల ధర పెట్టడంతో స్థానిక ఓటర్స్ మాత్రమే తన ఓటును సద్వినియోగం చేసుకున్నారు. ఇందులో అధికార కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ పార్టీ ఓటుకు రెండు వందల పంచోడి చేయగా బీజెపి మాత్రము వంద రూపాయలు మాత్రమే ఇవ్వడముతో ఓటర్స్ ఒక్కువగా ఈ సారి ఓటు వేయడానికి ఓటర్స్ ఆసక్తి చూపకపోవడం గమన్వరం. నియోజకవర్గంలోని ఆయా మండలాలలోని పోలింగ్ భూత్ సెంటర్లలో ఉదయం 7 గంటలకు మొదలైన పోలింగ్ 11 గంటల వరకు మందకోడిగా కొనసాగిన పోలింగ్ 33 శాతముతో పోలైన ఓట్ల అనంతరం మధ్యాహ్నం ఒంటిగంట నుండి మహిళలు అత్యధికముగా పోలింగ్ భూతులకు చేసుకున్నారు. ఇది ఇలా ఉంటే సుదూర ప్రాంతాలలో ఉన్న ఓటర్స్ ఓటు వేయడానికి రాలేకపోయారు. దీనితో



పోలింగ్ శాతము సంగెం మండలంలో 75 శాతం, గీజుగొండ మండలంలో 64 శాతం పోలైయ్యాయి. పరికాల నియోజకవర్గంలో మొత్తం పోలింగ్ శాతం 70.20 శాతం పోలైయ్యాయి. అత్యధికంగా మహిళా ఓటర్స్ పోలింగ్‌లో పాల్గొన్నారు.

# పార్టీల జాతకాలు మార్చేసిన దళారులు

## ఏకపక్షంగా ఓటింగ్

పరకాల-ప్రభాతవార్త

పరకాల సెగ్మెంట్‌లో అభ్యర్థుల జాతకాలను దిగువ శ్రేణి నాయకులు, దళారులు మార్చేశారు. దాంతో పరకాల ప్రాంతంలో ఏకపక్షంగా ఓటింగ్ కొనసాగినట్లు విశదమవుతుంది. వరంగల్ లోక్ సభ స్థానంలో ప్రముఖ పోటీ జరుగుతున్న క్రమంలో ఓటర్లకు నజరానాలను అందించడానికి నియమించిన దిగువ శ్రేణి నాయకులు ఓటర్లను కలుసుకున్నది లేదు. కేవలం అక్కడ ఇస్తున్నాం రండి.... ఇక్కడ ఇస్తున్నాం రండి అంటూ ప్రలోభాలు పెట్టి నిరాశకు గురి చేశారు. కేవలం ప్రధాన పార్టీలలోని ఒక పార్టీకి చెందిన వారే ఓటుకు రూ.200లు ఇచ్చినట్లు పలువురు తెలిపారు. అవసరానికి ఆదుకున్న వాడే ఆపద్భాంధవుడు అన్న తరహాలో ఓటర్లు ఏకపక్షంగా ఓట్లు వేయడం కనిపించింది. ముందస్తుగా ఎన్నికల ప్రచారంలో గంభీరాలు పలికిన పార్టీలు డాంబీకం తప్ప చరనయలు శూనయం. మేము ఇది చేస్తాం అది చేస్తా అంటూ ఊక దంపుడు ఉపన్యాసాలకే తప్ప మరి దేనికి సాటి రాకుండా పోయారు. ఎవరు చేసిన పాపానికి వారే బాధ్యులు అన్న చందంగా ఎవరు తవ్వుకున్న గోతిలో వారే పడతారని సామెత ఎన్నికల్లో ప్రస్ఫుటం అవుతుంది.

# ముగిసిన ఎన్నికల పర్వం

పరకాల, మే 13, (ప్రభాతవార్త



పరకాల నియోజకవర్గంలో పార్లమెంట్ ఎన్నికల పర్వం సోమ వారం జరిగిన పోలింగ్‌తో ముగి సింది. ఉదయం 7గంటలకు మంద కోడిగా ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్నం సమయంలో ఊప దుకుంది. కొన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ మిషన్లు మొరాయించడంతో కొంత జాపనయం చోటుచేసుకుంది. అభ్యర్థులకు మద్దతుగా వారి అనుచరులు పోలింగ్ బూత్‌ల వద్ద నిలబడి తమ అభ్యర్థికి ఓటు వేయాలని ప్రచారం చేశారు. అదేవిధంగా కొన్ని ప్రాంతాల్లో ఆయా పార్టీల నేతలు డబ్బులిస్తామని చెప్పి ఇవ్వలేదంటూ ఆందోళనలు చేశారు. పరకాల దళిత కాలనీ, మాధారం ప్రాంతానికి చెందిన ఓటర్లు తమకు బిఆర్ఎస్ నేతలు డబ్బులిస్తామని చెప్పి ఇవ్వలేదన్నారు. ఆయా పోలింగ్ బూత్‌ల వదనద ఓటర్లు డబ్బుల విషయమే చర్చించుకోవడం గమనార్హం. మొత్తం మీద పోలింగ్ సరళి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు చోటివ్వకుండా ప్రశాంత వాతావరణంలో ముగియడంతో ఇటు పోలింగ్ సిబ్బంది, అటు అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. వివిధ రాజకీయ పార్టీలు గత రెండు రోజులుగా కొంత మంది ఓటర్లకు డబ్బులు పంచి మరికొంత మందికి డబ్బులు అందకపోవడంతో ఓటింగ్‌లో పాల్గొనమని కొన్ని ప్రాంతాల్లో ఓటర్లు తమ ఇండ్ల వద్దనే భీష్మించుకు కూర్చున్నారు. దీంతో పోలింగ్ జరుగుతున్న సమయంలో కూడా రాజకీయపక్షాలు డబ్బులు పంపిణిలో నిమగ్నమయ్యారు. అధికారులు ఓటింగ్ శాతం పెంచేందుకు అవగాహన సదస్సులు, ప్రచార కార్యక్రమాలు చేపట్టినపనపటికి ఓటింగ్ శాతంలో ఎటువంటి మార్పు రాకపోవడం గమనార్హం. ఈ ఎన్నికల్లో మహిళల కోసం ప్రత్యేకంగా పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేసి వాటిని అందంగా అలంకరించడం కొత్తగా కన్పించింది.

# అక్కడ ఎన్నికలంటేనే దాడులు

## ఇది నాగారం చరిత్ర

## మళ్లీ పునరావృతమైది

పరకాల- ప్రభాతవార్త



పరకాల సెగ్మెంట్‌లో ఆగ్రామం ప్రత్యేకత సంతరించుకుంది. ఎప్పుడు ఎన్నికలు వచ్చిన అక్కడ దాడులు జరుగుతూనే ఉంటాయి. ఇలాంటి చరిత్ర సోమవారం నాటి లోక్‌సభ ఎన్నికల సందర్భంగా పునరావృతం అయింది. గత కొన్నేళ్లుగా పార్టీలో కొనసాగిన నాయకుడు, ఇటీవల అజ్ఞాతంలోకి వెళ్లి లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో అప్పట్లో బిఆర్ఎస్ పార్టీలో చేరిన ఆ నాయకుడు పార్టీ తరుపున ప్రచారానికి గ్రామానికి వచ్చాడు. దాంతో కొందరు కాంగ్రెస్ నాయకులు అతనికి ఎదురు తిరిగారు. దీంతో గొడవ ముదిరి దాడికి దారితీసింది. ఇరు వర్గాలు పరస్పరం దాడులకు పాల్పడడం గమనార్హం.ఈ క్రమంలో గాయాలపాలైన టిఆర్ఎస్ వర్గీయులు పోలీస్‌స్టేషన్‌కు తరలివచ్చి ఫిర్యాదయ్యారు.

పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నా....

పరకాల మండలం నాగారం గ్రామంలో సోమవారం జరిగిన రాజకీయ గోడవ వివాదస్పదంగా మారింది. వైస్ ఎంపిపి మధుసూధన్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి ఆధ్వర్యంలో పోలీస్‌స్టేషన్ ఎదుట బిఆర్ఎస్ శ్రేణులు ధర్నా చేశారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ దాడికి పాలనపడిన వారిపై చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ వర్గీయులు నినాదాలు చేశారు.

# ఉత్సుకత లేని ఓటర్లు

## -మందకోడిగా పోలింగ్

పరకాల- ప్రభాతవార్త

పార్లమెంట్ ఎన్నికలు అనగానే సంబరం నెలకొంది. మూడు ప్రధాన పార్టీలు ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. పోటా పోటిగా సభలు, సమావేశాలు నిర్వహించాయి. అదంతా ఎన్నికల నాటికి పోలింగ్లో తుస్సు మనిపించింది. ప్రధాన పార్టీల దళారులు ఓటర్లకు నజరానాలు అందించడంలో అలసత్వం అవలంభించడం ప్రధానంగా చెప్పుకోవాల్సి న కారణం. కేవలం ఒక పార్టీ మాత్రమే తమ దిగువ శ్రేణి నాయకులతో ఓటర్లకు తాయిలాయి అందించడం కలిసి వచ్చిందని చెప్పవచ్చు. దాంతో పరకాల సెగ్మెంట్ పరిధిలో ఓటింగ్ సరళి ఏకపక్షంగా కొనసాగినట్లు రాజకీయ అనుభవజ్ఞులు అభిప్రాయ పడుతున్నారు. ఎన్నాళ్లు ప్రసార పర్వంలో డాంబికాలకు పోయిన పార్టీలు నోరు మెదపలేని పరిస్థితికి పరిమితమై పోయారని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఏకపక్షంగా జరిగిన ఓటింగ్ ఏ పార్టీని దరికి చేర్చెనో అని ఉత్కంఠ జనాలలో నెలకొంది. జూన్ 4 నాటికి అభ్యర్థుల భవితవ్యం తేటతెల్లం కానుంది.

# ప్రశాంతంగా పార్లమెంట్ ఎన్నికలు

నూతనకల్,13మే,(ప్రభాతవార్త:

మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను పగడ్బంధీగా ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం పోలింగ్ కేంద్రాలను సందర్శించి మాట ్లాడారు.మండలంలో మొత్తంగా ఎన్నికలలో ఓటు వేసే ఓటర్లు పురుషులు 14280 ఉండగా, స్త్రీలు 14302 ఉన్నట్లు, మొత్తం 28582 మంది ఓటర్లు ఎన్నికల్లో ఓటు వేయడానికి 35 పోలింగ్ కేంద్రాలను నాలుగు సెక్టార్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారుర.పోలింగ్ కేంద్రాలలో నిఘా నేత్రాలను ఏర్పాటు చేసినట్లు , సమస్యాత్మక ప్రదేశాలలో,గ్రామాలలో పోలింగ్ కేంద్రాలలోనే కాకుండా బయటి ప్రాంతంలో కూడా నిఘా నేత్రాలను ఏర్పాటు చేసి ఎన్నికలను పకడ్బంధీగా ప్రశాంత వాతావరణంలో జరిగేలా ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.కాగా ఆదివారంవారు తెలిపారు.

# రేగొండలో ప్రశాంతంగా ఎన్నికలు

**-బాగిర్థపేట గ్రామంలో స్వల్ప ఉద్రిక్తత**

**-రెండు చోట్ల మోరాయించిన ఈవిఎంలు**

**-పోలీంగ్ సరళిని పరిశీలించిన ఎమ్మెల్యే గండ్ర**

*రేగొండ, మే 13, ప్రభాతవార్త*

ఉమ్మడి రేగొండ మండలంలో పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. సోమవారం నాలుగో దశ పార్లమెంట/ ఎన్నికల్లో భాగంగా రేగొండ మండలంలో 33,589మంది ఓటర్లు ఉండగా, 24,710మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గోరికొత్తపల్లి మండలంలో 16,320ఓటర్లు



ఉండగా, 11,676మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. రేగొండ మండలంలో 71%ఓట్లు నమోదైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఉదయం పోలీంగ్ ప్రారంభం దశలోనే మండలంలోని రూపురెడ్డిపల్లి గ్రామంలో 255బూతులో అరగంట పాటు ఈవీఎం మోరాయించగా, మరో ఈవీఎంను అధికారులు ఏర్పాటు చేసి పోలీంగ్ ప్రారంభించారు. చిన్నకోడపాక గ్రామంలో మోరాయిచంగా మరో ఈవీఎంను ఏర్పాటు చేసి గంట ఆలస్యంగా పోలీంగ్‌ను నిర్వహించారు. మండలంలో పోలీంగ్ మందకోడిగా సాగింది. కాగా సాయంత్రం ఎన్నికలు ముగిసే సమయానికి మండలంలోని బాగిర్థపేట గ్రామంలో టిఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. సమయం ముగిసిన తర్వాత బిజేపి, టిఆర్ఎస్ కార్యకర్తలు ఓటర్లను పోలీంగ్ బూత్‌లోకి పంపించే క్రమంలో కాంగ్రెస్ టిఆర్ఎస్ కార్యకర్తల మధ్య గొడవ చోటుచేసుకుంది. సంఘటన స్థలానికి స్థానిక ఎస్సై రవికుమార్ చేరుకొని గొడవను సద్దుమనగా చేసి పంపిచారు. మండలంలోని జగ్గయ్యపేట, రేగొండ, సుల్తాన్‌పూర్, వెంకటేశ్వర్లపల్లి గ్రామాలలో జరుగుతున్న పోలీంగ్ సరళిని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరిశీలించారు. మండలంలోని గూడెపల్లి గ్రామంలో ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ జడ్పీ ఛైర్మన్ సాంబారి సమ్మారావు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలకేంద్రంలో బిజేపి జిల్లా అధ్యక్షులు ఏడునూతల నిశీధర్ రెడ్డి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# ప్రశాంతంగా ముగిసిన పోలీంగ్

**-71.56శాతం పోలీంగ్ నమోదు**

**-ఓటు హక్కును వినియోగించుకున్న 21,711మంది ఓటర్లు**

*చిట్యాల, మే 13, ప్రభాతవార్త*

మండలంలో సోమవారం నిర్వహించిన పారల్మఎంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం మందకోడిగా సాగిన పోలీంగ్ అనంతరం పుంజుకుంది. ఎండలను దృష్టిలో పెట్టుకొని ఓటర్లు ఉదయం 9గంటల వరకు బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలో 30,339ఓటర్లు ఉండగా మండల వ్యాప్తంగా 38పోలీంగ్ స్టేషన్‌లు అధికారులు ఏర్పాటు చేశారు. సమస్మాత్మక గ్రామాల్లో ఢిల్లీ పోలీస్ బలగాలను మోహరించారు. 21,711వేలమంది



తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఎన్నికల అధికారి తెలిపారు. మొత్తం మండల వ్యాప్తంగా 71.56శాతం పోలీంగ్ జరిగినట్లు చెప్పారు. ఎన్నికల సందర్భంగా భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే పోలీంగ్ స్టేషన్‌లను సందర్శించి, పోలీంగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. వృద్ధులకు, దివ్యాంగులకు పోలీంగ్ స్టేషన్‌ల వద్ద సరైన ఏర్పాటు చేశారు. ఆర్డీఓ ఆదేశాల మేరకు కొన్ని ప్రైవేటు వాహనాలు సుదూర ప్రాంతాల నుండి ఓటర్లను స్వచ్ఛంధంగా తరలించారు. ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. సహకరించిన ప్రజలకు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

# అకాల వర్షానికి వరి రైతు కంట కన్నీరు

**-కోతల సమయానికి ఈదురు గాలులతో భారీ వర్షం**

**-అతాలకుతలమైన రైతాంగం**

**-మోరంచ వాగువెంట మునిగిన పంట పొలాలు**

**-ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని వేడుకోలు**

*గణపురం, మే 13, ప్రభాతవార్త*

అకాల వర్షానికి వరి రైతు కంట కన్నీరు మిగిల్చింది. వడ్లు చేతికి అందే సమయానికి ఈదురుగాలులతో భారీ వర్షం కురవడంతో వరి పంట నేలకు ఒరిగింది. గత మంగళవారం కురిసిన వర్షంతో వరి కోతలు మరో 10రోజులు ఆలస్యం కావడం, తిరిగి మళ్లీ భారీ వర్షం ఆదివారం సాయంత్రం కురవడంతో రైతులకు కోలుకోలేని దెబ్బ తగిలింది. మరో 15రోజులైతే మండలంలో వరికోతలు పూర్తయ్యేవి.



ఈసమయంలోనే భారీ వర్షాలు రైతుల పాలిట శాపంగా మారాయి. ఆదివారం కురిసిన భారీ వర్షాలకు వరి పంటలు పూర్తిగా నేలవాలాయి. గత మంగళవారం కురిసన వర్షాలతో వరి పంటలకు నష్టం వాటిల్లినప్పటికి ఆదివారం రాత్రి గంటకు పైగా కురిసన వర్షంతో రైతుల ఆశలు ఆవిరయ్యాయి. గణపురం మండలకేంద్రానికి చెందిన గోరంట్ల శేషగిరిరావు ప్రశాంత్ రావులకు చెందిన సుమారు 400బస్తాల ధాన్యం ఆరబోయగా ఆదివారం కురిసిన భారీ వర్షానికి ధాన్యం పూర్తిగా కొట్టుకుపోయి నీటిలో తేలియాడింది. భారీ వర్షంలో చేసేదేమి లేక చేతులేత్తేయాల్సి న పరిస్థితి ఏర్పడింది. అదేవిధంగా మోరంచ వాగు వెంట వందలాది ఎకరాల పంట పొలాలు నీట మునిగాయి. నగరంపల్లికి చెందిన గొర్రె ఎల్లేశ్వర్ యాదవ్‌కు చెందిన సుమారు 5ఎకరాల వరి పంట పూర్తిగా నీటిలో మునిగి మొలకలు వచ్చాయి. కోతలు పూర్తి చేసి ఆరబోసిన ధాన్యానికి గణపురం మండలకేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో భారీ నష్టం వాటిల్లింది. ఇప్పటికే మండలంలో వరి కోతలు ప్రారంభమైనప్పటికీ మరో వారం రోజుల్లో ఊపందుకున్నాయి. ప్రస్తుతం వరి పంటలు రైతులకు చేతికందే దశలో ఉండగా భారీ వర్షాలు రైతుల పాలిట శాపంగా మారాయి. దీంతో రైతాంగం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చేతికందే దశలో వరి పంట చేజారి పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే క్షేత్రస్థాయి పరిశీలన చేసి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని వేడుకుంటున్నారు.




## మల్హర్‌రావులో ప్రశాంతంగా పోలింగ్

**-వెల్లువెత్తిన ఓటరు చైతన్యం**

**-మండలంలో 72% పోలింగ్ నమోదు**

*మల్హర్‌రావు, మే 13, ప్రభాతవార్త*



మండల వ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికల కోసం అధికారులు 22పోలీంగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. 11పోలీంగ్ కేంద్రాలను ఒక సెక్టార్‌గా విభజించి ఇద్దరు సెక్టార్ ఆఫీసర్‌ను నియిమించడం జరిగింది. ఉదయం 7గంటలకు ప్రారంభమైన పోలీంగ్ సాయంత్రం 4గంటల వరకు సాగింది. పోలీంగ్ ముగిసే సమయానికి మండలం సగటు పోలీంగ్ శాతం 72%గా నమోదైంది. గత డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో 84.18% పోలీంగ్ నమోదు కాగా ప్రస్తుతం 13% తగ్గింది. అయినప్పటికీ ఓటు హక్కు వినియోగంపై ప్రజల్లో చైతన్యం వెల్లి విరిసింది. ప్రజాస్వామ్యంలో ఇది ఒక మంచి పరిణామంగా చెప్పుకోవచ్చు. ఎన్నికలలో వివిధ స్థాయిల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఎన్నికలను నిర్వహించారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి, కాటారం సిఐ నాగార్జున రావుల ఆధ్వర్యంలో కొయ్యూర్ ఎస్ఐ వడ్లకొండ నరేష్ భారీ బందోబస్తు నిర్వహించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన సొసైటీ ఛైర్మన్

**-వర్షాభావ నేపథ్యంలో రైతులు జాగ్రత్తగా ఉండాలి**

**-పిఏసిఎస్ ఛైర్మన్ చెప్యాల రామారావు**

*మల్హర్‌రావు, మే 13, ప్రభాతవార్త*

మండలంలోని పిఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వెలమలపల్లి వరిధాన్య కొనుగోలు కేంద్రాన్ని ఛైర్మన్ చెప్యాల రామారావు సోమవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ..రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి ప్రభుత్వ నిబంధనలు పాటించాలని, దురదృష్టవశాత్తు జిల్లాకు రాబోవు రోజుల్లో అకాల వర్షపాతం నమోవు అయ్యే అవకాశం ఉన్నందున రైతులు ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఆదివారం రాత్రి కురిసిన అకాల వర్షం వలన తడిసిన ధాన్యం కుప్పలను పరిశీలించి తడిసిన ధాన్యాన్ని ఆరబోసుకోవాలని రైతులకు పలు సూచనలు చేస్తూ, తడిసిన ధాన్యాన్ని కూడా మిల్లర్లు తీసుకునే విధంగా ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకొని రైతులను ఆదుకోవడానికి కృషి చేస్తానని తెలిపారు.



# ఓటు హక్కును వినియోగించుకున్న ప్రముఖులు

*ప్రభాతవార్త- బాలసముద్రం:*



వరంగల్ పశ్చిమ నియోజకవర్గం హన్మకొండలో ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులలో హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్, కమీషనర్ ఆఫన పోలీస్ అంబర్‌కిషోర్‌ఝా, పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి కుటుంబ సభ్యులు, మాజీ శాసన సభ్యులు బిఆర్‌ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్ దంపతులు, హనుమకొండ బిజెపి అధ్యక్షురాలు రావు పద్మ, దివంగత మాజీ శాసన సభనయలు మద్దికాయల ఓంకార్ చెల్లెలు మొగిలి నిర్మలతో పాటు అనేక మంది ప్రముఖులు పశ్చిమ నియోజకవర్గంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# ఓటు హక్కును వినియోగించుకున్న 34వ డివిజన్ మహిళా అధ్యక్షురాలు

*కరీమాబాద్, మే 13, ప్రభాతవార్త*



వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఎంపి ఎలక్షన్ సందర్భంగా డివిజన్ మహిళా అధ్యక్షురాలు కన్నోజు వంశీ లావణ్య ఓటు హక్కును వినియోగించుకున్నారు. వారు మాట్లాడుతూ భారత రాజానయంగం మనకు ఇచ్చిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి స్వేచ్ఛ స్వతంత్రంగా మనకు నచ్చిన అభ్యర్థిని ఎన్నుకోవాలి. వరంగల్ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి కడియం కావ్య అత్యధిక మెజార్టీతో విజయవం సాధించబోతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను నమ్మి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఈ విజయాన్ని అందించబోతున్నారని ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళలు కార్యకర్తలు పాలొనగన్నారు.

# స్వగ్రామంలో ఓటువేసిన మాజీమంత్రి పొన్నాల లక్ష్మయ్య

*రఘునాథపల్లి, మే 13 ప్రభాతవార్త :*

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మాజీమంత్రి పొన్నాల లక్ష్మయ్య తన స్వగ్రామం రఘునాథపల్లి మండలంలోని ఖిలాషాపురం గ్రామంలో తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. సోమవారం జరిగిన ఎన్నికల పోలింగ్ సరళిని స్థానిక బీఆర్‌ఎస్ నాయకులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు వై.కుమార్‌గౌడ్, మార్కెట్ డైరెక్టర్ శివరాత్రి రాజు, నాయకులు కావటి యాదగిరి, జిట్టె వీరస్వామి, దొంగ మహిపాల్‌రెడ్డి, కావటి రాజయ్య, కొడిదేటి శంకర్, ముప్పిడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**– స్వగ్రామంలో ఓటువేసిన జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి..:**

పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా సోమవారం లింగాలఘణపురం జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి తన స్వగ్రామమైన రఘునాథపల్లి మండలం మాదారం గ్రామంలో తన ఓటును వినియోగించుకున్నారు. ఈసందర్భంగా పోలింగ్ సరళిని పరిశీలించి కార్యకర్తలను ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో మాదారం గ్రామ మాజీ సర్పంచ్ గుడి రాంరెడ్డి, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పోలింగ్ సరళిని పరిశీలించిన ఎమ్మెల్యే

*దేవరుప్పుల, మే 13 ప్రభాతవార్త :*



దేవరుప్పుల మండలకేంద్రంలోని పలు గ్రామాలలోని పోలింగ్‌కేంద్రాలను ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు మన దేశ తలరాతను మార్చే ఎన్నికలు కాబట్టి ప్రతీ ఒక్కరూ తమ ఓటుహక్కును ఆలోచించి వినియోగించుకోవాలని, ప్రతీ ఒక్కరూ ఓటువేయడం మరిచిపోవద్దని తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు నల్లశ్రీరాములు, నాయకులు కాసారపు ధర్మారెడ్డి, భోనగిరి యాకస్వామి, పులిగిల్ల వెంకన్న, రెడ్డిరాజుల రమేష్, గణేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఓటింగ్ హక్కును వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే

*పరకాల, మే 13, ప్రభాతవార్త*



పరకాల పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కుటుంబ సమేతంగా తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. తొలుత పట్టణంలోని భవాని కుంకుమేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఓటు హక్కు వినియోగించుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముమ్మరంగా ప్రజలు పోలింగ్‌లో పాల్గొంటున్నారని, గతంలో కంటే ఎక్కువ పట్టణంలో పోలింగ్ పెరుగుతుందన్నారు. ప్రశినంచే గొంతుక ఉండలని ప్రజలు ఆలోచిస్తున్నారనీ, మేధావులు, విద్యావంతులు పోలింగ్‌లో పాల్గొనాలని కోరారు. ప్రజాస్వామ్యం బలపడాలంటే అందరు ఓటింగ్‌లో పాల్గొనాలని గత పార్లమెంట్ ఎన్నికలలో కంటే పోలింగ్ శాతం పెరుగుతుందన్నారు. ప్రజతు తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. వరంగల్ అభ్యర్థి సుధీర్‌కుమార్ గెలుపుతో పాటు రాష్ట్రంలో అత్యధిక స్థానాల్లో బిఆర్‌ఎస్ అత్యధిక స్థానాల్లో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

**పోలింగ్ సరళిని పరిశీలించిన చల్లా....**

పరకాల పట్టణంలోని పలు బూతులలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పోలింగ్ సరళిని పరిశీలించారు. ఇప్పటి వరకు పోలైన ఓట్ల వివరాలను స్థానిక నేతలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పట్టణంలోని ఓ పోలింగ్ బూత్‌లో ఓటు వేసి యువకులతో సరదాగా ఫోటో దిగారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎన్నికల్లో పాల్గొని తమ ఓటును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఆయన వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడినడ, మాజీ మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి, నాయకులు గండె వెంకటేశ్వర్లు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఓటువేసిన మున్సిపల్ చైర్మన్

*పరకాల, మే 13, ప్రభాతవార్త*



వరంగల్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పరకాల పట్టణంలోని బాలుర పాఠశాలలో 42వ బూత్‌లో కుటుంబ సభ్యులతో కలిసి మున్సిపల్ చైర్మన్ సోద అనిత రామకృష్ణ తమ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే మతతత్వానికో, ప్రాంతీయ తత్వానికో ఇతరాత్ర ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా మీ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరుతున్నారన్నారు పూర్తిగా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజాస్వామనయం నిలవాలంటే అఖండ భారతదేశంలోపల ఓటు అనే ఆయుధం ద్వారా అనేక అంశాలు మారుతుంటాయని ప్రతి పౌరుడు విధిగా ఎన్ని పనులు ఉన్నా, ఎన్ని బాధనయతలు ఉన్నా, విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఇది మన బాధ్యత అన్నారు.




# ఓటు హక్కు వినియోగించుకున్న బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు

*కరీమాబాద్, మే 13, ప్రభాతవార్త*



వరంగల్ తూర్పు నియోజకవర్గం శివనగర్, 34వ డివిజన్, ప్రకాష్ మెమోరియల్ హైస్కూల్‌లో వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా విలువైనదని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు ప్రజలను కోరారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న కలెక్టర్ పి.ప్రావీణ్య

*ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:*

లోక్‌సభ ఎన్నికల పోలింగ్ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నినంగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సోమవారం వరంగల్ పశ్చిమ అసెంబ్లీ సెగ్మెంట్‌లోని హంటర్‌రోడ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల పోలింగ్ సజావుగా జరుగుతున్నదని, ఓటు హక్కును తాను బాధ్యతగా వినియోగించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల పోలింగ్ సజావుగా జరుగుతున్నదని, ఓటు హక్కును తాను బాధ్యతగా వినియోగించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

# ఓటు హక్కును వినియోగించుకున్న పశ్చిమ ఎమ్మెల్యే నాయిని

*ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:*



వరంగల్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా హన్మకొండ 54వ డివిజన్‌లోని పోచమ్మకుంటలో ఉన్న తేజస్విని స్కూల్‌లో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి, కుటుంబ సభనయలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# పోలింగ్ ప్రశాంతం అభ్యర్థుల్లో టెన్షన్ టెన్షన్

*ప్రభాతవార్త- బాలసముద్రం:*

వరంగల్ పార్లమెంట్ ఎన్నికలు పోలింగ్ ప్రశాంతంగా ముగిసినవి. కానీ అభ్యర్థుల్లో టెన్షన్ మొదలైంది. ఎవరికి వారే మేము గెలుస్తామంటే మేము గెలుస్తామంటూ ధీమా వ్యక్తం చేస్తున్నా ప్రధానంగా కాంగ్రెస్, బిజెపి, బిఆర్‌ఎస్‌ల మధ్య త్రిముఖ పోటీ నెలకొంది. తీవ్రమైన పోటీ మాత్రం కాంగ్రెస్ బిజెపి మధ్య ఉంటుందని ప్రముఖుల వాదన. ఏది ఏమైనా వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో మాత్రం బిజెపి కాంగ్రెస్‌ల మధ్య నువ్వా నేనా అన్నట్లు ఉత్కంఠ నెలకొంది. అభ్యర్థులలో ఎవరికి వారే గెలుస్తామని ధీమా వ్యక్తం చేసునతన్నా లోపల మాటకు టెన్షన్ మొదలైంది. ఈ టెన్షన్ జూన్ 4 వరకు కౌంటింగ్ అయ్యే వరకు తప్పదని తెలుస్తోంది. గెలిచిన అభ్యర్థులకు పెద్దగా మెజార్టీ కూడా రాకపోవచ్చు. అనేది కొంత మంది వాదన, ఏది ఏమైనా జూన్ 4 వరకు వేచి చూడాల్సిందే.

## పోలింగ్ కేంద్రాల సరళిని పరిశీలించి జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు


బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గం పహాడ్ మండలంలో సోమవారం జరిగిన లోక్‌సభ ఎన్నికల పోలింగ్ సరళిని పలు కేంద్రాలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు అకస్మికంగా సందర్శిం చారు. మండలంలోని మొరంపల్లి బంజర, రెడ్డిపాలెం మొదలగు కేంద్రాలను సందర్శించి పోలింగ్ సిబ్బందిని అక్కడ ప్రస్తుత పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. వృద్ధులను, దివ్యాంగులను పోలింగ్ కేంద్రాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పలువురు ఓటర్లను సందేహాలను నివృత్తి చేశారు.

## పర్ణశాలలో పునర్వసు కళ్యాణం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో శ్రీరాముడి జన్మనక్షత్రం అయిన పునర్వసు నక్షత్రం సందర్భంగా మాస కళ్యాణాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలోని స్వామి వారికి విశ్వక్సేన పూజ, పుణ్యా హవాచనం, యోత్రధారణ, తదుపరి కంకణ, యజ్ఞోపవీతధారణ, స్వామి వారి, అమ్మవారి ప్రవరలు, మహాసంకల్పం, మంగళాష్టకాలు, మధుపరకాలు, జీలకర్రబెల్లం సమర్పణ, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, స్వామి వారికి, అమ్మవారికి ఆశీర్వచనం, తదుపరి మంగళహారతి, మంత్రపుష్పం తదితర కార్యక్రమాలను శాస్త్రయుక్తంగా ఆలయ పండితులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకుడు శేషం కిరణ్‌కుమారాచార్యులు, పొడిచేటి సీతారామానుజాచార్యులు, ప్రత్యేక అధికారి అనిల్‌కుమార్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## భద్రాచలంలో పోలింగ్ ప్రశాంతం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

లోక్‌సభ ఎన్నికల పోలింగ్ సోమవారం భద్రాచలం పట్టణంలోని 41 పోలింగ్ కేంద్రాలలో ప్రశాంత వాతావరణంలో సాగింది. భద్రాచలం వ్యాప్తంగా మొత్తం 40,152 మంది ఓటర్లు ఉండగా .. వీరిలో 68.65 శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. పోలింగ్ కేంద్రాల్లోని పోలింగ్ సరళిని ఏఎస్పీ పరితోష్ పంకజ్ పర్యవేక్షించారు. ఎన్నికల అధికారులు ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. తహసిల్దార్ శ్రీనివాసరావు, సీఐ వై. సంజీవరావు, ఎస్సైలు విజయలక్ష్మి, పి.వి.ఎన్.రావు, సెక్టార్ అధికారులు నిరంతరం పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించి పరిస్థితులను సమీక్షించారు. వృద్ధులు,దివ్యాంగులు పోలింగ్ కేంద్రాలకు చేరుకోగానే వీలు చైర్ల సహాయంతో కేంద్రం లోపలికి వెళ్ళి ఓటు హక్కును వినియోగించుకున్నారు. కేంద్రాల వద్ద 144వ సెక్షన్‌ను అమలు చేశారు. 100 మీటర్ల పరిధి వరకు ఎవరు గుమి కూడకుండా చర్యలు తీసుకున్నారు. ఈవీఎంలు కూడా ఏ కేంద్రాలలో మొరాయించలేదు. ఓటర్ల ఉదయం 7 గంటలకే పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. ఎండ వేడిమి తీవ్రమవుతుండడంతో ఉదయాన్నే కేంద్రాలకు చేరుకుని ఓటు హక్కును వినియోగించుకున్నారు. 119 -భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గం వ్యాప్తంగా ఉదయం 11 గంటల వరకు 30.10 శాతం పోలింగ్ నమోదు అవ్వగా, మధ్యాహ్నం 1 గంటల వరకు 49.54 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. అదేవిధంగా 3 గంటలకు 60.58 శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా, సాయంత్రం 4 గంటల వరకు 64.72 శాతం ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారని,5 గంటలకు 64.72 శాతం పోలింగ్ నమోదు అయ్యిందని దీంతో పోలింగ్ ప్రక్రియ పూర్తి అయిందని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి దామోదర్‌రావు తెలిపారు.

# నేత్రపర్వంగా శ్రీరామపునర్వసు దీక్షా విరమణ

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో శ్రీరామ దీక్షితులు సోమవారం పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకుని దీక్ష విరమణ చేశారు. ఏప్రిల్ 17వ తేదీన జరిగిన శ్రీరామనవమి పర్వదినం, శ్రీరామచంద్రస్వామి వారి జన్మనక్షత్రమైన పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకుని అనేకమంది రామభక్తులు శ్రీరామ దీక్షాధారణ చేశారు. 27 రోజులు దీక్షను గావించి 28వ రోజు సోమవారం దీక్షను విరమించారు. స్థానికులు సోమవారం ఉదయాన్నే దేవస్థానంలోని బేడామండపంలో ఇరుముడిని కట్టుకోగా సుదూర ప్రాంతాలలో గల శ్రీరామదీక్షితులు వారి స్వస్థలాల్లోని దేవాలయాల్లో ఇరుముడిని కట్టుకుని సోమవారం ఉదయాన్నే దేవస్థానం సన్నిధికి చేరుకున్నారు. దీక్షితులందరూ అర్చకస్వాముల మంత్రోచ్ఛరణాల నడుమ వారి వద్ద ఉన్న శ్రీస్వామి వారి పాదుకలకు ప్రత్యేక పూజలు చేసి ఇరుముడిని కట్టుకున్నారు. దేవస్థానంలో పనిచేసే వెంకటరత్నం శ్రీరామ దీక్షను ధరించగా .. దేవస్థానంలోని శ్రీస్వామి పాదుకలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి శిరస్సు పై ధరించి శ్రీస్వామి వారి అంతరాలయం చుట్టూ దీక్షితులతో ప్రదక్షణ గావించారు. అసలైతే శ్రీరామదీక్షితులందరూ కలిసి శ్రీస్వామి వారి దేవస్థానం గిరిప్రదక్షణ చేయాల్సి ఉండగా లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో 144 సెక్షన్ అమలులో ఉన్నందున గిరి ప్రదక్షణకు అధికారుల నుంచి అనుమ తులు రాకపోవడంతో దేవస్థా నం ప్రాంగణంలోని అంతరాలయంలోనే ప్రదక్షణ గావించారు. అదేవిధంగా సాయంత్రం శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను వెండి రథంపై ఆశీనులను చేసి దీక్షను విరమింపజేసిన వారి చేతులమీదుగా వెండిరథంను మూడు సార్లు దేవస్థానం చుట్టూ ప్రదక్షణ గావించి భద్రాద్రి రామయ్య సేవల్లో తరించారు. ఈ పూజా కార్యక్రమాలను దేవస్థాన పర్యవేక్షకుడు లింగాల సాయిబాబా పర్యవేక్షించారు.

# దుమ్ముగూడెం మండలంలో ప్రశాంతంగా పోలింగ్

**-75 శాతం పోలింగ్ నమోదు**

**-ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు గ్రామాల్లో ప్రశాంతంగా పోలింగ్ నిర్వహణ**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలో సోమవారం జరిగిన లోక్‌సభ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. దుమ్ముగూడెం మండలంలో 75 శాతం పోలింగ్ నమోదు అయినట్లు ఎన్నికల అధికారి, దుమ్ముగూడెం తహసిల్దార్ చంద్రశేఖర్ విలేకర్లకు తెలిపారు. దుమ్ముగూడెం మండలంలోని 40 పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ ఎన్నికల ప్రక్రియ జరిగింది. మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామపంచాయతీలోని కే.రేగుబల్లి ఆశ్రమ పాఠశాలలో 144వ పోలింగ్ బూత్‌లో ఉదయం అర్ధగంట సేపు ఈవీఎం మొరాయించడంతో ఓటింగ్ ప్రక్రియ నిలిచిపోయింది. అనంతరం అధికారులు వేరొక ఈవీఎంను అమర్చి పోలింగ్ ప్రక్రియను ప్రారంభించారు. ఛత్తీస్‌ఘడ్ సరిహద్దున ఉన్న పైడిగూడెం, గౌరవరం, మారాయిగూడెం, తదితర గ్రామాలలో ఉదయం నుంచే ఆదివాసీ ఓటర్లు బారులు తీరారు. దుమ్ముగూడెం పోలీసులతో పాటు సీఆర్‌పీఎఫ్ సిబ్బంది, సరిహద్దు గ్రామాల్లో గట్టి బందోబస్తు భద్రత నడుమ పోలింగ్ జరిగింది. మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు. ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగింది. దుమ్ముగూడెం మండలంలోని మొత్తం 36,065 మంది ఓటర్లు అందులో 75 శాతం ఓటింగ్ నమోదు అయ్యింది.

-ప్రశాంతంగా ఎన్నికల ప్రకియ ముగిసింది

**-తహసిల్దార్ చంద్రశేఖర్**



దుమ్ముగూడెం మండలంలోని పార్లమెంట్ ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిసాయని ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించడానికి సహకరించిన పోలీసు సిబ్బందికి సెక్టోరియల్ అధికారులకు, సూపర్‌వైజర్‌లకు, వివిధ శాఖల అధికారులకు దుమ్ముగూడెం తహసిల్దార్ చంద్రశేఖర్‌రావు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మండుడెండను లెక్కచేయకుండా ఓటింగ్ ప్రక్రియలో పాల్గొన్న దుమ్ముగూడెం మండల ఓటర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. దుమ్ముగూడెం మండలంలోని 75 శాతం పోలింగ్ నమోదు అయిందని ఈ సందర్భంగా తహసిల్దార్ విలేకర్లకు తెలిపారు.

# ప్రశాంత వాతావరణంలో ముగిసిన పార్లమెంట్ ఎన్నికలు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త ::







పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బూర్గంపహాడ్ మండలంలోని 57 పోలింగ్ కేంద్రాల్లో సోమవారం ప్రశాంతంగా ఎన్నికలు ముగిసాయి. మండల వ్యాప్తంగా మొత్తం 49,813 మంది ఓటర్లకు గాను మహిళలు, పురుషులతో కలిపి 30,809 మంది ఓటర్ల తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండల వాప్తంగా 61.85 శాతం నమోదు అయ్యింది. కాగా అత్యధిక పోలింగ్ శాతం 241 పోలింగ్ కేంద్రంలో 88.07 శాతం నమోదు కాగా .. అత్యల్పంగా 200 పోలింగ్ కేంద్రం వద్ద 21.79 శాతం నమోదయింది. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఓటర్లు తమ ఓటు హక్కును నమోదు చేసేందుకు సమయం ఉండడంతో నాలుగు గంటల తరువాత పలు పోలింగ్ కేంద్రాల్లో పదుల సంఖ్యలో ఓటర్లు వేచి ఉన్నారు. కొన్ని కేంద్రాల్లో నాలుగు గంటల సమయం ముగిసిన తరువాత ఓటర్లు ఓటు వేసేందుకు రావడంతో అధికారులు సమయం అయిపోయిందని చెప్పడంతో చాలా మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోకుండానే వెనుతిరిగారు. నాగినేనిప్రోలు, రెడ్డిపాలెం గ్రామంలో పోలింగ్ సమయం అయినపోయిన తరువాత ఓటర్లు రావడంతో అధికారులు వారిని లోపలికి అనుమతించలేదు. ప్రొసిడింగ్ అధికారులు ప్రతి పోలింగ్ కేంద్రాల్లో పీవోపీవోతో పాటు ముగ్గురు ఓపీవోలు సిబ్బంది పాల్గొన్నారు. దివ్యాంగులు, వృద్ధులకు వీల్ చైర్లు సహాయంతో తరలించారు. రాష్ట్ర వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉండడంతో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్సై సుమన్, అదనపు ఎస్సై నాగభిక్షంల ఆధ్వర్యంలో ప్రతి పోలింగ్ కేంద్రంలో పోలీసు సిబ్బంది విధులు నిర్వహించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో అదనపు బలగాలను ఏర్పాటు చేయడంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదు. మండల కేంద్రంలో ఓ పోలింగ్ కేంద్రం వద్ద ఇరు వర్గాల మధ్య స్వల్ప ఘర్షణ చోటు చేసుకుంది. పోలీసులు జోక్యం చేసుకోవడంతో వివాదం సద్దుమణిగింది. 144 సెక్షన్ అమలులో ఉన్నందున ఉదయం నుంచి అక్కడక్కడ చిన్న చిన్న సంఘటనలు జరిగినప్పటికి మండల వ్యాప్తంగా ప్రశాంతంగా పోలింగ్‌లో ఓటర్లు పాల్గొన్నారు. పోలీసు సిబ్బంది బందోబస్తును నిర్వహించారు.

# పోలింగ్ ప్రశాంతం

## మండల వ్యాప్తంగా 79.68శాతం పోలింగ్ నమోదు

## గుట్టలు దిగివచ్చి ఓటు వేసిన పెనుగోలు వాసులు...!

వాజేడు, మే 13, ప్రభాతవార్త:

పోలింగ్ కేంద్రానికి దగ్గరగా ఉండి ఓటు వేయాలంటే బద్దకిస్తున్న ఈ రోజుల్లో 17 కిలోమీటర్ల మేర దూరం నుండి కాలినడకన గుట్టపై నుండి దిగి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తెలంగాణ,



ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు అడవుల్లోని వాజేడు మండలం,పె నుగోలులో ఉన్న గిరిజనులు సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు వేసేందుకు



17 కి.మీటర్లు కాలినడకన వచ్చారు. గుట్టలపైన నివాశముంటున్న ఆదివాసీలు మండల కేంద్రంలోని జంగాలపల్లి పోలీస్ సేటషన్‌లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మూడు గుట్టలు, పలు వాగులు దాటుకుంటూ కాలినడకన పెనుగోలు నుండి 22 మంది ఓటర్లు ఉండగా, 18 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గుమ్మడిదొడ్డి వరకు 17. కి. మీటర్ల నడిచి విచ్చిన వీరిని గుమ్మడి దొడ్డి వద్ద తహసీల్దార్ శ్రీనివాస్ ఆటోల ద్వారా మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రానికి తరలించారు. మండల వ్యాప్తంగా 19 వేల 2 మంది ఓటర్లు ఉండగా, 15 వేల 206 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో మండల వ్యాప్తంగా 79.68 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల కంటే 10శాతం పోలింగ్ తక్కువగా నమోదు కావడంతో ప్రధాన పార్టీలు తమకు మోజార్టీ వస్తుందంటే తమకే మెజార్టీ వస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. మండల వ్యాప్తంగా ఎన్ని కలు ప్రశాంతంగా నిర్వహించడంతో మండల అధికారులను ప్రజలు ప్రసంశిస్తున్నారు.

ఏటూరునాగారం వార్త



మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

## ఓటుహక్కు వినిగియోగించుకున్న కార్పొరేటర్

పోచమ్మ మైదాన్, మే 13 ప్రభాతవార్త



పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సోమవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 22వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి డివిజన్‌లోని రైజింగ్ సన్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో తన ఓటుహక్కును విని యోగించు కున్నారు.

## ఓటుహక్కు వినియోగించుకున్న కార్పొరేటర్ గందెకల్పన నవీన్ గుప్తా

పోచమ్మ మైదాన్, మే 13 ప్రభాతవార్త



పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం 28వ డివిజన్‌లో పోలింగ్ జోరుగా సాగింది. డివిజన్ ప్రాంత పరిధిలోని ప్రతి పోలింగ్ కేంద్రాల్లో ప్రజలు ఉదయం నుండే తమ ఓటుహక్కును స్వచ్ఛ ందంగా వినియోగించు కున్నారు. ఈ సందర్భంగా డివిజన్ లోని విశ్వకర్మ వీధిలోని శాంతినికేతన్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో 28వ డివిజన్ బీజెపి కార్పొరేటర్ గందెకల్పన నవీన్ తమ ఓటుహక్కును వినిగియోగించుకున్నారు.

## దివ్యంగులకు, వయోవృద్ధులకు ఉచిత రవానా సౌకర్యం

వరంగల్ కలెక్టరేట్, మే 13, ప్రభాతవార్త:



లోకసభ సార్వత్రిక ఎన్నికల సందర్భంగా వరంగల్ తూర్పు అసెంబ్లీ సెగ్మెంట్ దివ్యంగులు, వయో వృద్దులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఎన్నికల సంఘం ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించింది. దివ్యంగులు, వయో వృద్దులు ఎన్నికల సంఘం ఏర్పాటు చేసిన ఆటో వచ్చి వారి ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగింది.

## ఎన్నికల విధుల్లో ఎస్సై సేవలు భేష్

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



మండలంలోని కేశాపూర్ గ్రామంలో ఉన్న ఓటర్ వృద్ధురాలిని విల్ చైర్‌లో గేటు దగ్గరికి ఎల్కతుర్తి ఎస్సై గోదారి రాజ కుమార్ తీసు కువెళ్లి సహాయం చేసిన సంఘటన చోటు చేసుకుంది. దివ్యాంగులను చేర్చుటకు సహాయం చేసే సిబ్బంది అందుబాటులో లేక బూత్ దగ్గరలో కనిపించిన మహిళా వృద్ధురాలిని ఓటు వేసుటకు సహాయం చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. కేశాపూర్ గ్రామంతో పాటు వివిధ గ్రామాల్లో ఓటర్లు నిశ్శబ్దంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ఓటర్లకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసిన తంగళ్ళపల్లి రమేష్

ప్రభాతవార్త ఎల్కతుర్తి:

మండలంలోని దామెర చింతపల్లి వివిధ గ్రామాల్లో ఓటర్లకు ఎండాకాలంలో దృష్టిలో ఉంచుకొని మజ్జిగ ప్యాకెట్లను సామాజిక కార్యకర్త తంగెళ్లపల్లి రమేష్ పంపిణీ చేసారు. వారితో పాటు మాజీ కోఆప్షన్ సభ్యులు మహిళలకు, వృద్దులకు మజ్జిగ ప్యాకెట్లను పంపణీ చేసి ఔరా అనిపించు కున్నారు. ఈ కార్యక్రమంలో రమేష్‌తో పాటు కోఆప్షన్ సభ్యులు, మహిళా ఓటర్లు, వృద్దులు, దివ్యాంగులు ఉన్నారు.



## భారత ప్రజాస్వామ్య ప్రక్రియను బలోపేతం చేయాలి

### - ఓటు హక్కు వినియోగించుకున్న బీజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్

వరంగల్ కలెక్టరేట్, మే 13, ప్రభాతవార్త:



భారత ప్రజాస్వామ్య ప్రక్రియను బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేయడానికి ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ జిల్లా బీజెపి అధ్యక్షులు గంట రవికుమార్ అన్నారు. సోమవారం లోక్‌సభ ఎన్నికల సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం శివనగర్, 34 డివిజన్, 170వ బూత్, ప్రకాష్ మెమోరియల్ హై స్కూల్లో వరంగల్ బీజేపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ దంపతులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఆయన మట్లాడుతూ...దేవం కోసం సనాతన ధర్మాన్ని కాపాడడం కోసం, వికసిత్ భారత్ కోసం తమ ఓటు హక్కును వినియోగించుకొని భారత ప్రజాస్వామ్య ప్రక్రియను బలోపేతం చేయాలని జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు.

## ఆకాల వర్షానికి తడిసిన ధాన్యం

### పట్టించుకోని అధికారులు,

### ఆందోళన చెందుతున్న రైతులు

ఐనుగుర్తి, మే 13, ప్రభాతవార్త

ఆరుగాలం కష్టించి పండించిన వరిధాన్యంను రైతులు ప్రభుత్వ మద్దతు ధరకు విక్రయించుకుందామని కోనుగోలు కేంద్రాల్లో పోసుకొగా 10 రోజులైనా కాంటాలు కాకపోవడంతో ఆకస్మాత్తుగా వచ్చిన అకాల వర్షంతో రైతుల ధాన్యం తడిసి ముద్దైయింది.ముద్దైయిన వరిధాన్యాన్ని కొనేవారుగానీ,పట్టించుకునే అధికారులు కన్నెత్తి చూడకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.వివరాల్లోకి వెళితే మండలంలోని ఐకెపి కొనుగోలు కేంద్రం 1లో ధాన్యాన్ని పోసుకున్న రైతులకు గత 10రోజులుగా కాంటాలు కాకపోవడంతోనే ఈ పరిస్థితి ఎదురైందని,వర్షానికి ధాన్యం తడిసినందున మా పరిస్థితి ఏమిటని,మమ్మల్నీ పట్టించుకునే అధికారులేరని రైతులు ప్రశ్నిస్తున్నారు.తడిసిన దాన్యాన్ని ఏలాంటి ఆంక్షలు లేకుండా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో రైతులు సంగం సారయ్య,కొట్టం రాజు,దేశబోయిన నగేష్‌లతోపాటు పలువురు రైతులు పాల్గొన్నారు.



## సమసమాజ స్థాపనకు, దేశ సమగ్రతను కాపాడుకోడానికి ఓటు ఒక ఆయుధం

### - కుటుంబ సమేతంగా ఓటు హక్కు వినియోగించుకున్న శాసన మండలి ఉప సభాపతి

వరంగల్ కలెక్టరేట్, మే 13, ప్రభాతవార్త:



ఓటు హక్కు అనేది సమసమాజ స్థాపనకు, దేశ సమగ్రతను కాపాడుకోడానికి ఓటు ఆయుధంలా ఉపయోగపడు తుందని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు శాసన మండలి ఉప సభాపతి డా॥బండా ప్రకాష్ ముదిరాజ్ అన్నారు. సోమవారం వరంగల్ అండర్ రైల్వే గేట్ ప్రాంతంలోని పెరుకవాడ ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు శాసన మండలి ఉప సభాపతి డా॥ బండా ప్రకాష్ ముదిరాజ్ కుటుంబ సమేతంగా ఓటు హక్కు వినియోగించుకుని మట్లాడుతూ రాజ్యాంగ పరిరణకు, సమాజంలో విలువలని పెంపొందించుకుంటూ నవ, యువ, మేల్కొలుపుకు ఒక చక్కటి ఆయుధంగా, అవకాశంగా మనకు కల్పించబడిన హక్కుగా బాధ్యతగా మనకి అవకాశం ఉంటుందని ప్రతీ ఒక్కరు బాధ్యతాయుతంగా ఓటు హక్కును వినియోగిస్తూ మంచి సేవ చేసే అభ్యర్థులను గెలిపించుకోవాలని ఆయన కోరారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ మేయర్ గుండ ప్రకాష్ రావు

వరంగల్ కలెక్టరేట్, మే 13, ప్రభాతవార్త:



వరంగల్ మట్టెవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మాజీ మేయర్ గుండ ప్రకాష్ రావు తన ఓటు హక్కు వినియోగించు కున్నారు. ప్రజలంతా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని గుండ ప్రకాష్ కోరారు.


తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఎలక్షన్ స్పెషల్
ప్రజాస్వామ్యానికి
పునాది ఓటు
EXIT
TELANGANA RASHTRA SAMITHI

# వార్త ఎలక్షన్ స్పెషల్

# ప్రజాస్వామ్యానికి పునాది ఓటు



# ముగిసిన ఓటర్ల అంతిమతీర్పు

**- ప్రశాంతంగా ముగిసిన పోలింగ్**

**- జిల్లావ్యాప్తంగా 74.86శాతం పోలింగ్ నమోదు**

**- అత్యధికంగా స్టేషన్‌ఘన్‌పూర్‌లో78.54శాతం పోలింగ్**

**- అత్యల్పంగా పాలకుర్తిలో 71.35శాతం**

**- చెదురుముదురు సంఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతం**



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జిల్లాలోని మూడు నియోజకవర్గాలలో చెదురుముదురు సంఘటనలు మినహా పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. కొన్ని పోలింగ్ బూత్‌లలో ఉదయం పోలింగ్ సరళి కొంత మందకొడిగా జరిగినా తిరిగి ఓటర్లు ఓటువేసేందుకు బారులు తీరారు. జనగామ జిల్లాకేంద్రంతోపాటు అక్కడక్కడ చెదురుముదురు సంఘటనలతో కొంత ఉద్రిక్తత నెలకొన్నా పోలీసులు జోక్యంచేసుకుని పోలింగ్ బూత్‌ల వద్ద ఎలాంటి సంఘటనలు జరగకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవడంతో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. జనగామ నియోజకవర్గంలోని తరిగొప్పుల మండలకేంద్రంలోని స్థానిక జిల్లాపరిషత్ బాలుర పాఠశాలలో 157పోలింగ్ కేంద్రంలో దాదాపు ఒక గంటపాటు ఈవీఎం మొరాయించడంతో ఓటర్లు వేచిఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. అధికారులు ఈవీఎంలను సరిచేయడంతో ఓటర్లు ఓటు వినియోగించుకున్నారు. జిల్లాలో రాత్రి వరకు కూడా పోలింగ్‌కొనసాగింది. పోలింగ్ ముగిసిన అనంతరం జనగామ నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2,42,771మందికి గాను 1,81,328మంది తమ ఓటుహక్కును వినియోగించుకోగా 74.69శాతం పోలింగ్ నమోదు కాగా, స్టేషన్‌ఘన్‌ఫూర్ నియోజకవర్గంలో మొత్తం 2,54,110మంది ఓటర్లకు గాను 1,99,581మంది ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకోగా 78.54శాతం పోలింగ్ నమోదైంది. పాలకుర్తి నియోజకవర్గంలో 2,55,514మంది ఓటర్లకు గాను 1,82,309మంది తమ ఓటుహక్కును వినియోగించుకోగా అత్యల్పంగా 71.35శాతం పోలింగ్ నమోదు అయ్యింది. జిల్లాలోని మూడు నియోజకవర్గాలు జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి లో మొత్తం 7,52,395మంది ఓటర్లు ఉండగా, 5,63,218మంది తమ ఓటుహక్కు వినియోగించుకోగా 74.86శాతం పోలింగ్ నమోదైంది. జనగామ నియోజకవర్గ పరిధిలో 278పోలింగ్ కేంద్రాలు ఉండగా, మొత్తం 2,42,771మంది ఓటర్లు ఉండగా ఇందులో పురుషులు 1,19,491, మహిళలు 1,23,270మంది, 10మంది థర్డ్‌జండర్లు ఉన్నారు. అదేవిధంగా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో 295పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని 2,54,110ఓటర్లు ఉండగా అందులో పురుషులు 1,25,210మంది, మహిళలు 1,28,898మంది ఉన్నారు. అదేవిధంగా పాలకుర్తి నియోజకవర్గంలో 296పోలింగ్ కేంద్రాలు ఉండగా 2,55,514మంది ఓటర్లు ఉండగా, వీరిలో పురుషులు 1,26,411మంది ఉండగా, మహిళ ఓటర్లు 1,29,090మంది, థర్డ్ జెండర్ ఓటర్లు 13మంది ఉన్నారు. కాగా, పార్లమెంట్ ఎన్నికల్లో నూతన ఓటర్లైయిన యువతీ యువకులు ఉత్సాహంగా తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు.

**- నియోజకవర్గాల వారీగా పోలింగ్‌శాతం వివరాలు..:**

ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన పోలింగ్ శాతం వివరాలు ఈవిధంగా ఉన్నాయి. ఉదయం 9గంటలలోపు జనగామలో పోలింగ్‌శాతం 10.84శాతం ఉండగా, స్టేషన్‌ఘన్‌పూర్‌లో 13శాతం పోలింగ్ నమోదుకాగా, పాలకుర్తిలో 10.24శాతం నమోదైంది. 11గంటలకు జనగామలో పోలింగ్ 27.50శాతం నమోదుకాగా, స్టేషన్‌ఘన్‌ఫూర్‌లో 30.40శాతం, పాలకుర్తిలో 27.20శాతం పోలింగ్ జరిగింది. మధ్యాహ్నం 1గంటలకు జనగామలో 45.03శాతం పోలింగ్ నమోదు కాగా, స్టేషన్‌ఘన్‌పూర్‌లో 47.55శాతం, పాలకుర్తిలో 45.67శాతం పోలింగ్ నమోదు అయ్యింది. మధ్యాహ్నం 3గంటలకు జనగామలో 60.4శాతం పోలింగ్ నమోదు కాగా, స్టేషన్‌ఘన్‌ఫూర్‌లో 63.51శాతం, పాలకుర్తిలో 60.22శాతం పోలింగ్ జరిగింది. సాయంత్రం 5గంటల లోపు జరిగిన పోలింగ్‌లో జనగామ నియోజకవర్గంలో 70.25శాతం పోలింగ్ నమోదు కాగా, స్టేషన్‌ఘన్‌ఫూర్‌లో 74.64శాతం పోలింగ్ జరగగా, పాలకుర్తి నియోజకవర్గంలో 68.41శాతం పోలింగ్ నమోదు అయ్యింది. కాగా, రాత్రి వరకు కూడా ఆయా నియోజకవర్గాలలో పోలింగ్ కొనసాగింది. మొత్తం పోలింగ్ ముగిసిన తరువాత జనగామ నియోజకవర్గంలో 74.69పోలింగ్ నమోదు కాగా, స్టేషన్‌ఘన్‌పూర్‌లో 78.54శాతం పోలింగ్ జరగగా, పాలకుర్తి నియోజకవర్గంలో అత్యల్పంగా 71.35పోలింగ్ నమోదైంది. మూడు నియోజకవర్గాలకు కలిపి మొత్తం 74.86శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

## జనగామ వార్త

జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## ఓటుహక్కు వినియోగించుకున్న కలెక్టర్ దంపతులు

*జనగామ టౌన్, మే 13 ప్రభాతవార్త :*



పార్లమెంట్ ఎన్నికలు -2024 సందర్భంగా జనగామ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దంపతులు తమ ఓటును వినియోగించుకున్నారు. సోమవారం జనగామ జిల్లాకేంద్రంలోని ప్రెస్టన్ కాలేజీలోని పోలింగ్ స్టేషన్‌లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా సతీమణితో కలిసి ఓటర్లతోపాటు క్యూలైన్‌లో నిల్చొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా మాట్లాడుతూ ఓటుహక్కు ఉన్న ప్రతీ ఒక్కరూ తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బచ్చన్నపేట మండలంలో ప్రశాంతంగా ఓటింగ్

*బచ్చన్నపేట, మే 13 ప్రభాతవార్త :*



మండలంలోని 47పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సాయంత్రం 6గంటల వరకు ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7గంటలకు ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్నం వరకు మందకొడిగా సాగింది. ఎంపీ ఎన్నికలు కావడంతో ప్రజలు అంతా పెద్దగా ఓటువేసేందుకు ఇతర ప్రాంతాల నుంచి తరలిరాలేదు. ఇక్కడున్నవారే తమతమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. బచ్చన్నపేట ఎస్ఐ సతీష్ ఆధ్వర్యంలో పోలింగ్‌కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎంపీడీవో రఘురామకృష్ణ ప్రతీ పోలింగ్ కేంద్రం పర్యటించి సిబ్బందికి, గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సౌకర్యాలు పరిశీలించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, సీపీఎం పార్టీల నేతలు పోలింగ్ కేంద్రాలకు దూరంలో ఉండి ఓటర్లకు తమతమ గుర్తుకు ఓటువేయాలని కోరారు. ఎన్నికల సిబ్బంది పోలింగ్ సమయం ముగియగానే ఈవీఎంలను పోలీసు వాహనాల్లో భద్రంగా తరలించారు. ఉదయం నుంచి సాయంత్రం గ్రామాల్లోని అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, బీఎల్‌ఓలు, పంచాయతీ సిబ్బంది, పోలింగ్ కేంద్రాల్లోనే ఉండి ఎన్నికల సిబ్బందికి అన్ని వసతులు కల్పించారు. ప్రశాంత ఓటింగ్‌కు సహకారం అందించారు. ఈసందర్భంగా తహసీల్దార్ అన్నిశాఖల అధికారులు, సిబ్బందికి ఎన్నికలు సజావుగా ముగిసినందుకు కృతజ్ఞతలు తెలియచేశారు.

**- ఓటు వినియోగించుకున్న జడ్పీచైర్‌పర్సన్..:**

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సోమవారం జనగామ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మీ అంజయ్య బచ్చన్నపేట మండలం గోపాల్‌నగర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో కుటుంబ సభ్యులతో కలిసి తన ఓటుహక్కును వినియోగించుకున్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అడిషనల్ డీసీపీ సురేష్

*దేవరుప్పుల, మే 13 ప్రభాతవార్త :*



దేవరుప్పుల మండలం నీర్మాల, దేవరుప్పుల, కడవెండి, సింగరాజుపల్లి గ్రామాల పోలింగ్ కేంద్రాలను సోమవారం జనగామ అడిషనల్ డీసీపీ సురేష్ ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా ఆయన పోలీసు సిబ్బందికి పలు సూచనలు జారీచేశారు. వారివెంట దేవరుప్పుల ఎస్ఐ చెన్నకేశవులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ధర్మకంచలోని పోలింగ్ కేంద్రం వద్ద ఉద్రిక్తత

**- బీఆర్ఎస్-కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వాదం**

**- ఇరువర్గాలను చెదరగొట్టిన పోలీసులు**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జనగామ పట్టణంలోని ధర్మకంచలోని 263బూత్‌నంబర్‌లో బీఆర్ఎస్, కాంగ్రెస్‌నాయకుల మధ్య వాగ్వాదంతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో పోలీసులు ఇరువర్గాల వారిని చెదరగొట్టారు. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. జిల్లాకేంద్రంలోని ధర్మకంచ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 263 బూత్ వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. పోలింగ్ సరళిని పరిశీలించేందుకు యువజన కాంగ్రెస్ నేత కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి వెళ్లగా అక్కడే ఉన్న బీఆర్ఎస్ ఏజెంట్ ప్రవీణ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో ఇరువురి మధ్య తీవ్ర వాగ్వాదం నెలకొంది. అదేసమయంలో ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్‌రెడ్డి సంఘటన స్థలానికి చేరుకోవడంతో ఇరువర్గాలకు చెందిన పార్టీ కార్యకర్తలు వాగ్వాదాలకు పాల్పడడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తతకు దారితీసింది. దీంతో సంఘటన స్థలానికి చేరుకున్న డీసీపీ సీతారాం, ఏసీపీ అంకిత్‌కుమార్ ఆదేశాల మేరకు సీఐ రఘుపతిరెడ్డి, ఎస్ఐలు పోలీసు సిబ్బందితో ఇరువర్గాలను చెదరగొట్టి అక్కడినుంచి పంపించివేయడంతో గొడవ సద్దుమణిగింది. కాగా, పోలింగ్ కేంద్రంవద్ద ఉద్రిక్తతకు దారితీసిన ఇరువర్గాలైన కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులపై కేసునమోదు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం.



## ప్రశాంతంగా ముగిసిన పార్లమెంట్ ఎన్నికలు

*తరిగొప్పుల, మే 13 ప్రభాతవార్త :*



పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా మండలకేంద్రంలో 15గ్రామపంచాయతీలకు గాను 15,711ఓటర్లు ఉండగా 12,060మంది ఓటుహక్కు వినియోగించుకున్నారు. మండలం మొత్తం పోలింగ్‌శాతం 76.76శాతం నమోదైంది. ప్రశాంత వాతావరణంలో పోలింగ్‌జరిగిందని ఎన్నికల అధికారులు తెలిపారు. ఎన్నికల సిబ్బంది పోలింగ్ ముగియగానే పోలీస్‌భద్రత నడుమ ఈవీఎంలను తరలించారు. ఎన్నికలకు పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, బీఎల్‌ఓలు, పోలింగ్ కేంద్రాల్లో ఉండి ప్రశాంత ఓటింగ్‌కు సహకారం అందించారు.

**- తరిగొప్పులలో గంటపాటు ఈవీఎంల మొరాయింపు..:**



జనగామ నియోజకవర్గంలోని తరిగొప్పుల మండలకేంద్రంలోని స్థానిక జిల్లాపరిషత్ బాలుర పాఠశాలలో 157 పోలింగ్ కేంద్రంలో దాదాపు ఒక గంటపాటు ఈవీఎం మొరాయించడంతో ఓటర్లు వేచిఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో అధికారులు మరొక ఈవీఎంను ఏర్పాటుచేశారు. అదేవిధంగా భోజ్యతండాలో 153పోలింగ్ బూత్‌లో అరగంటపాటు ఈవీఎం మొరాయించగా ఎన్నికల అధికారులు సరిచేయడంతో ఓటర్లు ఓటు వినియోగించుకున్నారు.

# నర్సంపేటలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

నర్సంపేట, మే 13, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని నర్సంపేటలో సోమవారం పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఎన్నికల్లో భాగంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి కృష్ణవేణి ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వాహణకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం 5గంటల వరకు జరిగిన పోలింగ్‌లో పలువురు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి బలరామ్‌నాయక్, బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి మాలోతు కవితలతో పాటు వరంగల్, ఈస్ట్‌జోన్ డీసీపీ రవీందర్ పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. మధ్యాహ్నం 1గంటల వరకు డివిజన్‌లో 43.6 శాతం నమోదు కాగా మూడు గంటల వరకు 62.3 శాతం నమోదైంది. సాయంత్రం 5గంటల వరకు 73.1 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. ప్రధానంగా నర్సంపేట డివిజన్‌లో కాంగ్రెస్ టిఆర్ఎస్‌ల మధ్య పోటీ నెలకొనడంతో ఆ పార్టీల నాయకులు పోలింగ్ కేంద్రాల వద్ద ప్రచారం నిర్వహించారు. నర్సంపేట పట్టణంలో మున్సిపల్ చైర్మన్ గుంటి రజిని కిషన్, మాజీ చైర్మన్ నాగెల్లి వెంకటనారాయణగౌడ్‌లతో పాటు కాంగ్రెస్ ముఖ్య నాయకులైన పిసిసి సభ్యులు పెండెం



రామానంద్, జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్‌రావులతో పాటు మాజీ ప్రజాప్రతినిధులతో పాటు ఇతర నాయకులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. అదేవిధంగా ప్రస్తుత ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తమ స్వగ్రామమైన అమీనాబాద్‌లో ఓటు వేయగా, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి నల్లబెల్లిలో ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**దుగ్గొండిలో....:** పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా దుగ్గొండి మండలంలో పోలింగ్ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు లేకుండా ప్రశాంత వాతావరణంలో ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. ఓటర్లు ఉదయం నుండి పోలింగ్ కేంద్రాలకు విచ్చేసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 34 గ్రామపంచాయతీ పరిధిలోని 43 పోలింగ్ కేంద్రాలు ఎలాంటి సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ముగిసింది. కాగా విలకాంగులు వృద్దులు ఓటు వేయడానికి పోలింగ్ కేంద్రాల వద్దకు రాగా వాలంటీర్లు బీఎల్‌వోలు గ్రామ పంచాయతీ సిబ్బంది సహాయంతో వీల్ చక్రాలపై కుర్చోపెట్టుకొని పోలింగ్ కేంద్రం వద్దకు తీసుకెళ్లి ఓటు వేయించి బయటికి తీసుకొచ్చి ఆటో సహాయంతో ఇంటికి పంపారు. కాగా తొగర్రాయి గ్రామానికి చెందిన కోట సాగరిక, కోట బేబిలు కొత్త ఓట్లను వేశారు. పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లు ఇబ్బందులు పడకుండా వైద్య సిబ్బందిని ఏర్పాటు చేశారు.

**నెక్కొండలో....:** మండల వ్యాప్తంగా పోలింగ్ ప్రశాంత వాతావరణంలో ముగిసింది. పోలింగ్ కేంద్రాల వద్ద అధికారులు, పోలిస్ సిబ్బంది పటిష్టబందోబస్తుతో పాటు పూర్తి ఏర్పాట్లు చేయడంతో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ సాఫీగా కొనసాగింది. వృద్దులు, వికలాంగులకు ఆయా పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కాగా ఉత్సహంతో పలు కేంద్రాల్లో కొత్త ఓటర్లు పాల్గొని ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆయా కేంద్రాల్లో ప్రజలతో పాటు నాయకులు, కార్యకర్తలు ఓటింగ్‌లో పాల్గొని ఓటు హక్కు వినియోగంపై పలువురిని ఉత్తేజ పరిచారు.

# నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## ఓటు హక్కు వినియోగించుకున్న ట్రాన్స్‌జెండర్లు

నర్సంపేట, మే 13, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని 172 పోలింగ్ బూత్‌లో ట్రాన్స్‌జెండర్స్ నియోజకవర్గ ఇంచార్జి గుగులోతు రాధానాయక్ ఓటు వేసి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా రాధా మాట్లాడుతూ ఓటు అనేది ప్రజల చేతిలో ఒక ఆయుదం లాంటిదని, ప్రతి ఒక్కరు తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ట్రాన్స్‌జెండర్స్ ఓటు వేసి ఆదర్శంగా నిలిచారు.

## పోలింగ్ సెంటర్లను పరిశీలించిన పోరికబలరాంనాయక్

నర్సంపేట, మే 13, ప్రభాతవార్త



మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ నర్సంపేట నియోజక వర్గంలోని ఇటుకాలపల్లి, ముత్తో జిపేట, నర్స ంపేట, బుదరావుపేట, మంగళవారిపేటలో పోలింగ సరళిని నర్సంపేట పట్టణ నియోజకవర్గ జిల్లా నాయకులతో కలిసి పరిశీలించారు. పోలింగ్ సరళి అద్భుంతంగా కొనసాగుతుందని కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు అభిమానంతో ఆశీర్వదిస్తున్నారని అత్యధిక మెజారిటితో తాను గెలవబోతున్నారని రాహుల్‌గాంధీ దేశానికి ప్రధాని కాభోతున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్లమెంట్ నియోజకవర్గంలో కార్యకర్తలు, నాయకులు అద్బుతంగా పనిచేస్తున్నారని వారి పనితీరుకు ఈ ఎన్నికే నిదర్శనం అని నాన్ ఏజెన్సీ ప్రాంతంలో 6గంటల వరకు ఏజెన్సీ ప్రాంతంలో నాలుగు గంటల వరకు సమయం ఉన్నందున కార్యకర్తలు ప్రతి ఓటర్ను బూతుకు చేర్చి ఓటింగ్ చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కమిటీ పార్టీ అధికార ప్రతినిధి, నియోజకవరనగ కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, మున్సిపాలిటి ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, నర్సంపేట మండల అధ్యక్షులు బానోతు లక్ష్మణ్‌నాయక్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు అఖిల్‌నాయక్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

దుగ్గొండి, మే 13, ప్రభాతవార్త

పార్ల మెంట్ ఎన్నికల పోలింగ్ కేంద్రా లను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శ న్‌రెడ్డి సందర్శిం చారు. మండలంలోని దుగ్గొండి, తొగర్రాయి, మైసంపల్లి గ్రామాల్లో సోమవారం పోలింగ్ బూత్‌లను చూశారు. ఈ కార్యక్రమంలో ఎంపి కాట్ల కోమల భద్రయ్య, మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్‌రావు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎన్ఆర్ఐ శానబోయిన రాజ్‌కుమార్, నాయకులు తోకల నర్సింహారెడ్డి, ఒడేటి తిరుపతిరెడ్డి, తుమ్మలపల్లి మహేందర్, అశోక్, గుండెకారి రంగారావు, కూస రమేష్, కామిశెట్టి ప్రశాంత్, యాదగిరి మధు, లింగమూర్తి పాల్గొన్నారు.

## మాతృదినోత్సవాన్ని జరుపుకున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు

నర్సంపేట, మే 13, ప్రభాతవార్త



మాతృదినోత్సవం సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి డ్యాగల శ్రీనివాస్‌ముదిరాజ్ తల్లి డ్యాగాల రమణమ్మని నర్సంపేట పట్టణంలోని తన నివాసంలో వారి అమ్మవయస్సు గల వారిని ఇంటికి ఆహ్వానించి వారి సమక్షంలో అమ్మకి శాలువా కప్పి సన్మానించుకొని మాతృదినోతనసవాన్ని సంతోషంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. అనంతరం మా తల్లితో సమానమైన వారికి తన అమ్మ చేతుల మీదుగా నాకు తోచిన విధంగా వారిని సంతృప్తి పరచడం జరిగిందని ఈ మాతృదినోత్సవాన్ని మా తల్లితో కలిసి చేసుకోవడం జరిగిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ దూదిమెట్ల కొమురమ్మ, వీరలక్ష్మి, ఎంగళ సరోజన, దూదిమట్ల కొంరుమల్లమ్మ, దూదిమట్ల చంద్రమ్మ, తాళ్లపల్లి రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఓటుహక్కును వినియోగించుకున్న పరకాల ఎమ్మెల్యే

దుగ్గొండి, మే 13, ప్రభాతవార్త

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. సోమవారం మండలంలోని కేశవపురం స్వగ్రమంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి దంపతులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పెంచాల సతీష్, పంచాయతీ కార్యదర్శి సంతోష్ పాల్గొన్నారు.




## రాష్ట్రంలో కాంగ్రెస్‌కు అధిక సీట్లు రావడం ఖాయం

### -అమీనాబాద్‌లో ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే దొంతి

చెన్నారావుపేట, మే 13, ప్రభాతవార్త



లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పది స్థానాలకంటే పైగా సీట్లు సాధించడం ఖాయమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా ఎమ్మెల్యే దొంతి సోమవారం స్వగ్రామం మండలంలోని అమీనాబాద్ గ్రామానికి చేరుకున్నారు. స్థానిక ప్రభుత్వ పాఠశాలలోని 210 పోలింగ్ బూత్‌లో ఎమ్మెల్యే దంపతులు శాలిని రెడ్డి మాధవరెడ్డిలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం పోలింగ్ కేంద్రం ఆవరణంలో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీల పట్ల ప్రజలు ఎంతో విశ్వాసం ఉందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల మాదిరిగానే రాష్ట్రంలో అధిక సీట్లు వస్తాయని కేంద్రంలో సైతం ఇండియా కూటమి అధికారాన్ని చేపడుతుందన్నారు. అలాగే మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బలరామ్‌నాయక్ నర్సంపేట నియోజకవర్గం నుండి భారీ మెజార్టీతో ఎంపిగా విజయం సాధిస్తారన్నారు. ఇందుకు పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, సమిష్టిగా పనిచేసి పార్టీని ముందుకు తీసుకెళుతున్నారన్నారు. వీరి వెంట మండల పార్టీ అద్యక్షులు భూక్యగోపాల్‌నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దెన రమేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి హరీష్, జాటోతు స్వామినాయక్, మల్లాడి వీరారెడ్డి తదితరులు ఉన్నారు.

## దివ్యాంగులకు వృద్ధులకు ప్రత్యేక సేవలు

చెన్నారావుపేట, మే 13, ప్రభాతవార్త

పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా ఎన్నికల కమీషన్ ఆదేశానుసారం చెన్నారావుపేట మండలంలో అన్ని గ్రామాలలో ప్రతి పోలింగ్ బూత్‌కు ఉచిత వాహన సౌకర్యాన్ని దివ్యాంగులకు వృద్దులకు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వాహన సౌకర్యాన్ని అందించడంలో వెహికల్ ఇంచార్జి పర్సన్స్‌గా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో పనిచేస్తున్న గ్రామ సంఘ వీవోఏలు విశేషంగా పనిచేశారు. అని ఏపిఎం ఈశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా దివానయంగులు 757 వృద్దులు 788 గర్భిణీ స్త్రీలు 43 ఈ వాహన సౌకర్యాన్ని సమకూర్చినట్లు మండల పీవోడబ్ల్యూ సీనియర్ సిటిజన్ సూపర్వైజర్ ఏపీఎం ఈశ్వర్ తెలిపారు. విసయవంతంగా కృషి చేసిన వీవోఏలకు, ఆటో డ్రైవర్లకు, ప్రభుత్వ పాఠశాలకు సంబంధించిన విద్యార్థులు స్వచనచందంగా వీల్‌చైర్ ఇంచార్జిగా పనిచేసి విజయవంతం చేశారని ఏపీఎం ఈశ్వర్ తెలిపారు.

# భూపాలపల్లి నియోజకవర్గంలో 65శాతం పోలింగ్ నమోదు

**-జిల్లా కలెక్టర్, జిల్లా**

**ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

వరంగల్ ఎస్సీ నియోజకవర్గ పరిధిలోని భూపాలపల్లి శాసనసభ నియోజకవర్గంలో 65శాతం పోలింగ్ జరిగినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా తెలిపారు. తీవ్రవాద ప్రభావిత ప్రాంతమైన జిల్లాలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ ప్రక్రియ జరిగినట్లు వారు తెలిపారు. 2019పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లాలో 62శాతన పోలింగ్ నమోదు కాగా ఈఎన్నికల్లో 65శాతం నమోదైనట్లు తెలిపారు. కాగా మూడు శాతం ఓటింగ్ పెరిగినట్లు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల నిర్వాహణలో భాగంగా పోలింగ్ ప్రక్రియ సక్రమంగా, సజావుగా నిర్వహించడంతో జిల్లా యంత్రానికి సహకరించిన ఓటర్లకు, ప్రజలకు, భాగస్వాములైన అధికార యంత్రాంగాన్ని వారు అభినందించారు. ఎన్నికల సమాచారం ఎప్పటికప్పుడు ప్రచార మాధ్యమాల ద్వారా ప్రజలకు చేరవేసిన మీడియా ప్రతినిధులను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా అభినందించారు.






జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ


## ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

**పలు గ్రామాల్లో మొరాయించిన ఈవీఎంలు**

**ఆలస్యంగా ప్రారంభమైన పోలింగ్**

**73.75 నమోదున పోలింగ్**

*టేకుమట్ల, మే 13, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల వ్యాప్తంగా సోమవారం జరిగిన పార్లమెంటు ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మండలంలోని అంకుషాపూర్, సోమనపల్లి, టేకుమట్ల, గ్రామాలలో ఈవీఎంలు మొరాయించడంతో సుమారు 40 నిమిషాల పాటు పోలింగ్ ఆలస్యంగా ప్రారంభమైంది.కాగా మండల వ్యాప్తంగా 28 పోలింగ్ స్టేషన్లో 21959 ఓటర్లు ఉండగా 16195 మంది తమ హక్కును వినియోగించుకున్నారు. మహిళలు 8119, పురుషులు 8076 తమ ఓటు హక్కును లవినియోగించుకున్నట్లు స్థానిక తహశీల్దార్ విజయలక్ష్మి తెలిపారు. కాగా పోలీసులు ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. మండలంలోని వెలిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది వైద్య సేవలందించారు.

## కాలనీలో తిరగాలంటే కంపు కొడుతుంది..!

**-రెడ్డి కాలనీ వాసుల తిప్పలు**

*భూపాలపల్లి రూరల్, మే 13, ప్రభాతవార్త*



భూపాలపల్లి మున్సి పాలిటీ పరిధిలోని 19వ వార్డు రెడ్డి కాలనీలో చెత్తాచెదారం అస్తవ్యస్తంగా తయారైంది. రోడ్లపైనే పడి ఉండడంతో కాలనీలో కంపు కొడుతుందని కాలనీ వాసులు వాపోతున్నారు. మున్సి పాలిటీ సిబ్బంది చెత్తబండి కాలనీలో తిరగే విధంగా అధికారులు చూడాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు. ఇంటి పన్నులపై ఉన్న శ్రద్ధ కాలనీని పరిశుభ్రంగా ఉంచడంలో మున్సి పాలిటీ అధికారులకు లేదని వారు విమర్శలు గుప్పిస్తున్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న మంత్రి శ్రీధర్‌బాబు

*కాటారం, మే 13, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మంథని నియోజకవర్గ పరిధిలోని కాటారం మండలంలోని ధన్వాడ గ్రామంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, మంత్రి సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మంత్రి స్వగ్రామమైన ధన్వాడలోని ప్రభుత్వ పాఠశాలలో క్యూలైన్‌లో నిలబడి వారు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈసందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ..ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. సాయంత్రం వరకు కొనసాగే పోలింగ్ కేంద్రాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని ఓటు హక్కును వినియోగించుకోవాలని మంత్రి శ్రీధర్‌బాబు సూచించారు.

## ఎన్నికల పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి

*జనగామ టౌన్, మే 13 ప్రభాతవార్త :*

లోక్‌సభ సాధారణ ఎన్నికలు-2024 సందర్భంగా ఎన్నికల పోలింగ్ సరళిని జనగామ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్‌రిజ్వాన్ భాషా సందర్శించి పరిశీలించారు. జనగామ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ కమ్యూనికేషన్ కంట్రోల్‌రూమ్‌లో ఎన్నికల పోలింగ్ సరళిని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్‌తో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా అధికారులకు పలు సూచనలు, సలహాలు అందించారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో అత్యధికంగా వయోవృద్ధుల 93.55శాతం ఓటరు నమోదు

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*జనగామ టౌన్, మే 13 ప్రభాతవార్త :*



సోమవారం జరిగిన లోక్‌సభ సాధారణ ఎన్నికల పోలింగ్ ప్రక్రియలో భాగంగా జిల్లాలో దివ్యాంగులు, వయోవృద్ధుల పోలింగ్‌శాతం 93.55గా నమోదైందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా వెల్లడించారు. ఈసందర్భంగా మూడు నియోజకవర్గాల వారీగా మొత్తం 869పోలింగ్ కేంద్రాలు ఉండగా 16,383 దివ్యాంగ ఓటర్లకు గాను 15,579ఓట్లు పోలుకాగా, 95.12శాతం నమోదైనట్లు వివరించారు. అదే విధంగా 6844మంది 85ఏళ్ల పైబడిన వయోవృద్ధుల ఓటర్లకు గాను 6151ఓట్లు పోలుకాగా, 90.03శాతం నమోదైనట్లు పేర్కొన్నారు. ఈ మేరకు మొత్తం 23,227దివ్యాంగులు, 85సంవత్సరాలు పైబడిన వయోవృద్ధుల ఓటర్లకు గాను 21,730ఓట్లు పోలు కాగా, 93.55శాతం నమోదైనట్లు తెలిపారు.

## పోలింగ్ సరళిని పరిశీలించిన ఎంపీ అభ్యర్థి కడియం కావ్య

*పాలకుర్తి, మే 13 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రంలో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య స్థానిక ఎమ్మెల్యే యశస్వినిరెడ్డితో కలిసి పోలింగ్ బూత్‌లను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామిగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి బైరుభార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల పోలింగ్ సిబ్బందికి సెలవు ప్రకటించిన కలెక్టర్

*జనగామ టౌన్, మే 13 ప్రభాతవార్త :*

సోమవారం జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో పోలింగ్ విధులు నిర్వహించిన అధికారులు, సిబ్బందికి నేడు (మంగళవారం) ప్రత్యేక సాధారణ సెలవుగా భారత ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసినందున జనగామ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా సెలవును ప్రకటించారు.

## పిడుగుపాటుకు కాలిన బార్దన్ బస్తాలు

*పాలకుర్తి, మే 13 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలం తిరుమలగిరిలో ఆదివారం సాయంత్రం కురిసిన అకాల వర్షంతో పాటు పిడుగు పడి అగ్నిప్రమాదానికి బార్దాన్ బస్తాలు గురయ్యాయి. దీంతో వరిధాన్యం కొనుగోలు కేంద్రంలో బస్తాలు కాలుతుండగా స్థానికులు ఫైరింజన్‌కు సమాచారం అందించగా ఫైరింజన్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకునే సరిగే సగం కాలిపోయాయి.

## జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన లోక్‌సభ పోలింగ్

**-పటిష్ట భద్రత నడుమ ఈవిఎంలు స్ట్రాంగ్ రూంకు తరలింపు**

**-పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సరళిని పరిశీలించిన ఎస్పీ కిరణ్ ఖరే**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో లోక్‌సభ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా ప్రశాంతంగా ముగిశాయి. జిల్లాకేంద్రంతో పాటు గణపురం, రేగొండ, చిట్యాలలోని వివిధ పోలింగ్ కేంద్రాలను ఎస్పీ కిరణ్ ఖరే సందర్శించి భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించి పోలింగ్ సరళిని పరిశీలించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంత పోలింగ్ కేంద్రాల్లో భద్రత బలగాలతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేయడం జరిగిందని పేర్కొన్నారు. జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది, సీఆర్‌పీఎఫ్, బిఎస్‌ఎఫ్, టిఎస్ఎస్‌పి, శిక్షణ కానిస్టేబుళ్లు, ఇతర శాఖల సమన్వయంతో సమర్థవంతంగా విధులు నిర్వర్తించారని తెలిపారు.



# ప్రతి ఒక్కరు ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలి

మహబూబాబాద్,మే13,(ప్రభాతవార్త)

ఓటుహక్కు వజ్రాయుధం లాంటిదని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మహబూబాబాద్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ అన్నారు. పార్లమెంట్ పోలింగ్ నేపథ్యంలో సోమవారం స్థానిక డిసిసి బ్యాంక్ ఆవరణలో ఏర్పాటు చేసిన పోలింగ్‌బూత్‌లో ఓటుహక్కును వినియోగించు కున్నారు. ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ దంపతులు కంకరబోడ్ పాఠశాలలో తమ ఓటుహక్కును వినియోగించు కున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఓటుహక్కును వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. పార్లమెంట్ పరిధిలోని ఏడు



నియోజకవర్గాల్లో పర్యటించడం జరిగిందని అంతటా ఓటింగ్ సరళి బాగుందని, ఓటర్లందరికి మౌలికసదుపాయాలు కల్పించారని అన్నారు. రాహుల్‌గాంధీ పాదయాత్ర కాంగ్రెస్ పార్టీకి కలిసొచ్చిందన్నారు. కాంగ్రెస్‌పై ప్రజల్లో ప్రగాఢ నమ్మకం ఏర్పడిందన్నారు. బిఆర్ఎస్ పార్టీ అనేక మోసపూరిత హామిలిచ్చి ఏ ఒక్క హామిని అమలువరు చలేదని విమర్శించారు. నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. పార్లమెంట్ పరిధిలో ఉన్న ఏడుగురు ఎమ్మెల్యేలు నా కోసం కష్టపడి పనిచేశారని వారందరితోపాటు ఓటర్లకు ప్రత్యేక ధన్య వాదాలు తెలుపుతున్నానన్నారు. అదేవిధంగా సిపిఐ కౌన్సిలర్ అజయ్‌సారథి ఓటుహక్కును సద్వినియోగం చేసుకున్నారు. కాంగ్రెస్ నాయకులు పద్మప్రవీణ్ ఇతర నాయకులు తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకున్నారు.



మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

## గాలి బీభత్సానికి నేలకూలిన తాటిచెట్లు

కేసముద్రం రూరల్,మే13,(ప్రభాతవార్త)



మండలంలోని కల్వల గ్రామంలో ఆదివారం రాత్రి గాలిబీభత్సానికి తాటిచెట్లు నెలకులాయి. తాటిచెట్లు విద్యుత్ వైర్లపై పడడం విద్యుత్ స్థంభాలు విరిగి పడ్డాయి. అయితే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్‌శాఖ ఏఈ శశిధర్ ఆధ్వర్యంలో అధికారులు రాత్రికిరాత్రే విద్యుత్ మరామత్తులు చేయించి విద్యుత్ సరఫరాను అందించారు. దీంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు.

## ఓటుహక్కు వజ్రాయుధం లాంటిది

### -మున్సిపల్ కమిషనర్ వెంకటస్వామి

మరిపెడ,మే13,(ప్రభాతవార్త)



ఓటర్లకు ఓటు వజ్రాయుధంలాంటిదని మరిపెడ మున్సిపల్ కమిషనర్ నాయిని వెంకటస్వామి అన్నారు. సోమవారం మున్సిపాలిటికేంద్రంలోని పోలింగ్ బూతలలోని 222,224 ఆదర్శ పోలింగ్ స్టేషన్‌లో ఓటర్లను బోకేలతో, డప్పుచప్పుళ్లతో ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క ఓటరు తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. విజ్ఞానవంతుడైన వ్యక్తిని ఎన్నుకొని దేశాన్ని అభివృద్ధిపథంలో నడిపించాలన్నారు. ఓటర్లను డబ్బుకు, మద్యం ప్రభావాలకు లోనుకాకుండా స్వచ్ఛందంగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. ఆయన వెంట మున్సిపల్ మేనేజర్ సంపత్‌కుమార్, వార్డు ఆఫిసర్‌లు రాధిక, వెంకటనారాయణ, మంగిలాల్, శానిటరి ఇన్‌స్పెక్టర్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## తోటబిక్షం ఆశయాన్ని ముందుకు తీసుకెళ్లాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,మే13,(ప్రభాతవార్త)



సిపిఎం పార్టీ దివంగత నాయకులు తోట బిక్షం ఆశయాన్ని ప్రతి ఒక్కరు ముందుకు తీసుకెళ్లాలని పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సోమవారం సిపియం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ వద్ద స్థూపాన్ని ఆవిష్కరించి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికులు, కష్టజీవుల కోసం పోరాడిన మహనీయుడు తోట బిక్షం అని కొనియాడారు. ముఖ్యంగా అసంఘటిత కార్మికుల సమస్యల కోసం, వారి హక్కుల కోసం పోరాడారన్నారు. పేదప్రజలకు ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. నేటి యువతరం ఆయన్ను ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాన్ని ముందుకు తీసుకెళ్లడమే ఆయనకిచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సూర్నపు సోమయ్య, గునిగంటి రాజన్న, ఆకుల రాజు, సమ్మెట రాజమౌళి, బానోత్ సీతారాంనాయక్, రావుల రాజు, యాకయ్య, నాగన్న, శ్రీనివాస్, యాకన్న, యమగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా సాగిన పోలింగ్

కురవి,మే13,(ప్రభాతవార్త)



మండలంలో పార్లమెంట్ పోలింగ్ సరళి ప్రశాంతంగా సాగింది. మండలంలోని పెద్దతండాలో మాజీమంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ తన ఓటుహక్కును సద్వినియోగం చేసుకున్నారు. మండలంలోని జరుగుతున్న ఎన్నికల సరళిని బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి మాలోతు కవిత పరిశీలించారు. అదేవిధంగా ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్ కురవిలోని పోలింగ్ బూత్‌లలో ఓటింగ్ విధానాన్ని పరిశీలించారు. మండలంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతమైన వాతావరణంలో పోలింగ్ సరళి సాగింది.

## ఓటుహక్కును వినియోగించుకున్న





## ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే దంపతులు

మహబూబాబాద్,మే13,(ప్రభాతవార్త)

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు దంపతులు, మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ దంపతులు సోమవారం తమతమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటుహక్కు కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. దేశాభివృద్ధిని నిర్ణయించేది పార్లమెంట్ ఎన్నికలేనని ఓటర్లు గుర్తించుకోవాలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల అధికారులు అన్నిరకాల మౌళిక సదుపాయాలు కల్పించారన్నారు. జిల్లా పోలింగ్‌లో ప్రజలు అత్యధికంగా పాల్గొని జిల్లా ఓటింగ్‌శాతాన్ని పెంచాలని కోరారు.

## ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

మహబూబాబాద్,మే13,(ప్రభాతవార్త)

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా ఎన్నికల ప్రక్రియ ముగిసింది. ఓటర్లు ఉదయం నుండే పలు పోలింగ్ కేంద్రాల్లో ఓటు వేయడానికి బారులు తీరారు. వికలాంగులు, వృద్ధ ఓటర్ల కోసం ఎన్నికల అధికారులు ఏర్పాటు చేసిన వీల్‌చైర్‌లలో వారు వచ్చి ఓటును సద్వినియోగం చేసుకున్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు మౌళిక సదుపాయాలు కల్పించారు. పోలీస్ అధికారులు కట్టదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. జిల్లా వైద్యశాఖ అధికారి కళావతిబాయి ఆదేశానుసారం అన్ని పోలింగ్ కేంద్రాల్లో వైద్య సిబ్బందితో ఓఆర్ఎస్ పాకెట్‌లు, హెల్త్‌కిట్‌లు అందుబాటులో ఉంచారు. కాగా పార్లమెంట్ ఎన్నికల్లో సాయంత్రం 5గంటల వరకు నమోదైన పోలింగ్ శాతం డోర్నకల్ నియోజకవర్గంలో 70.86%, మహబూబాబాద్ నియోజకవర్గంలో 67.19% శాతం ఓటింగ్ నమోదైంది. అయితే మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో 68.6% శాతం ఓటింగ్ సరళి నమోదైంది. సాయంత్రం 6గంటల వరకు సుమారు 70%శాతానికి పైగా ఓటింగ్ శాతం నమోదు అయ్యే అవకాశం ఉంది.




## పోలింగ్‌ను బహిష్కరించిన గిరిజనవాసులు

మరిపెడ,మే13,(ప్రభాతవార్త)

మండలంలోని చింతలగడ్డ గ్రామపంచాయతీలోని ఓటర్లు సోమవారం పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌ను బహిష్కరించారు. గ్రామపంచాయతీలో పోలింగ్ కేంద్రాన్ని కేటాయించకుండా సుమారు 3కిలోమీటర్ల దూరంలో రూప్‌సింగ్ తండాలో పోలింగ్ కేంద్రాన్ని కేటాయించడంపై గిరిజనులు మండిపడుతున్నారు. చింతలగడ్డతండాలో పోలింగ్ కేంద్రాన్ని కేటాయించడంలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విషయం తెలుసుకున్న మండల తహశీల్దారు సైదులు, సిఐ హథిరాం, ఎస్సైలు తాహెర్‌బాబాలు గ్రామానికి చేరుకొని ప్రజలను సముదాయించి ఓటుహక్కు వినియోగించుకోవాలని కోరినా ప్రజలు ఓటు వేయడానికి ఇంటి నుండి బయటకు రాకపోవడం గమనార్హం. తండావాసులు పోలింగ్‌ను బహిష్కరించడంతో చుట్టుపక్కల గ్రామాలతో పాటు మండలంలో చర్చనియాంశంగా మారింది.

## బెల్టుషాపులపై ఎక్సైజ్ పోలీసుల దాడులు

మహబూబాబాద్,మే13,(ప్రభాతవార్త)

పార్లమెంట్ ఎన్నికల కోడ్ నేపథ్యంలో బెల్టుషాపులపై డిటిఎఫ్, ఎస్‌హెచ్‌వో టీంల ఆధ్వర్యంలో సోమవారం జిల్లాలోని కురవి మండలంలో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సుమారు 30వేల విలువైన మద్యాన్ని పట్టుకొని మద్యంను విక్రయిస్తున్న మండలకేంద్రానికి చెందిన షేక్ ఖాదర్‌బాబా, వేముల వీరన్నలపై కేసులు నమోదు చేశారు. ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వ నిబంధనలను అతిక్రయిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సిఐలు సి.హెచ్ నీరజ, జి.చిరంజీవి, ఎస్సైలు అశోక్‌కుమార్, కిరీటి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పార్లమెంట్ ఎన్నికల పోలింగ్

## హెమ్లాతండాలో యువకునిపై కేసునమోదు

నెల్లికుదురు, మే 13, ప్రభాతవార్త

పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ సోమవారం ప్రశాంతంగా ముగిసినట్లు స్థానిక తహశీల్దార్ కోడిచింతల రాజు తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ.... మండలంలోని 45పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ఉదయం నుండి సాయిత్రం వరకు ప్రశాంతంగా జరిగినట్లు తెలుపుతూ పోలింగ్ శాతం మండల వ్యాప్తంగా 65శాతం పైగా ఉంటుందని తెలిపారు. కాగ మండలంలోని హెమ్లా తండాలోని 160వ పోలింగ్ బూత్‌లో ఓటువేసి అవిడియోను సోషల్‌మీడియాలో ప్రచారం చేసినట్లుగా అందిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేసినట్లు తెలిపారు.

**నర్సింహులపేటలో** :మండలంలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండ



పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసినట్లు తహశీల్దార్ నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మండలంలోని అయా గ్రామాలకు చెందిన 17654 మంది ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తెలిపారు.

**చిన్నగూడురు** : పార్లమెంట్ ఎన్నికల నేపద్యంలో మండలంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా పోలింగ్ ముగిసింది. వృద్ధురాలిని పోలింగ్ కేంద్రానికి స్వయంగా ఎస్సై వీల్‌చైర్‌పై తీసుకెళ్లి ఓటు వేయించింది. దీంతో స్థానికులు అభినందిస్తున్నారు. ప్రభుత్వ విప్, నియోజకవర్గ ఎమ్మెల్యే రామచంద్రునాయక్ మండలంలో పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ సరళిని పరిశీలించారు. అదేవిధంగా మండలంలోని ఉగ్గంపల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ తన ఓటుహక్కును సద్వినియోగం చేసుకున్నారు. మొత్తంగా మండలంలో 74.48శాతం ఓటింగ్ నమోదైంది.

**ఇనుగుర్తి** : మండలంలోని 22 పోలింగ్ బూత్‌ల్లో నిర్వహించిన పోలింగ్‌లో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండ ప్రశాంతంగా పోలింగ్ నిర్వహించారు. కాగ మండలంలోని చిన్నముప్పారం గ్రామంలోని 122వ పోలింగ్ బూత్ లో ఉదయం 20నిమిషాల పాటు ఈవిఎంలు మొరాయించగా, అధికారులు స్పందించి ఈవిఎంలను సరిచేయగా పోలింగ్ ప్రారంభించారు.

# తొర్రూరు వార్త

## వృద్దులు,వికలాంగులకు వీల్‌చైర్ చేయూత : డిఎస్పీ సురేష్

నెల్లికుదురు, మే 13, ప్రభాతవార్త



వృద్దులు, వికలాంగులు వీల్‌చైర్‌ను ఉపయోగించుకొండని, వీల్‌చైర్ వృద్దులు, వికలాంగులకు చేయూతనందిస్తుందని తొర్రూరు డిఎస్పీ సురేష్ సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ తీరును పరిశీలించడానికి విచ్చేసిన సందర్భంగా కొందరు వృద్దులు నడవలేని స్థితిలో ఉండటం గమనించిన డిఎస్పి వెంటనే అపక్కనే ఉన్న వీల్‌చైర్లలను తెప్పించి స్వయాన ఆయనే వృద్దులను వీల్‌చైర్లో కూర్చోబెట్టి మెల్లగా తీసుకెళ్ళండని సిబ్బందిని అదేశించడంతో వృద్దులు, వికలాంగులపై ఆయన చూపిన ప్రేమను పలువురు ఓటర్లు అభినందిస్తున్నారు.

## మండలంలో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికల పోలింగ్

చెన్నారావుపేట, మే 13, ప్రభాతవార్త



మండలంలో సోమవారం జరిగిన లోక్‌సభ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. ఉదయం 7గంటలకు మొదలైన పోలింగ్ ప్రక్రియ సాయంత్రం ఆరు గంటల వరకు కొనసాగింది. గత అసెంబ్లీ ఎన్నికలతో పోల్చుకుంటే లోక్‌సభ ఎన్నికలు సాదాసీదాగా కొనసాగాయని పలువురు పేర్కొంటున్నారు. మండలంలోని పోలింగ్ బూతుల్లో ఉదయం నుండి ఓటింగ్ మందకొడిగా కొనసాగింది. కొన్ని గ్రామాల్లో మాత్రమే ఓటర్లు బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గతంలో కంటే ఈ సారి పోలింగ్ 7గంటల వరకు ఉండటంతో ఓటర్లు ఎలాంటి హడావుడి లేకుండా పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. దీనికి తోడు వ్యవసాయ పనులు అకాల వర్షంతో ధాన్యం తడువడంతో రైతులు ఓటు వేసేందుకు అంతగా ఉత్సాహం చూపలేకపోయారు.

**-భారీ వర్షంతో పోలింగ్ సిబ్బంది ఇబ్బందులు...**

సోమవారం రాత్రి అకాల భారీ వర్షంతో పోలింగ్ సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గాలి వాన బీభత్సంతో టెంట్లు క్రిందపడిపోగా కరెంటు పోయి చీకట్లోనే ఉండిపోయారు. పలు గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలోకి నీళ్ల చేరుకున్నాయంటున్నారు. అయినప్పటికి ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది అక్కడే ఉండి తగిన ఏర్పాట్లు కల్పించారు. కాగా ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఎన్నికలు విజయవంతం చేశామని ఎస్ఐ గూడ అరుణ్ తెలిపారు. ఇందుకు గ్రామాల్లో పోలింగ్ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

**-ఓటు హక్కు వినియోగించుకున్న స్వాతంత్ర్య అభ్యర్థి....**

కాగా మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల్లో స్వతంత్ర్య అభ్యర్థిగా భరిలో నిలిచిన తోపనగడ్డకు చెందిన బానోతు ప్రేమ్‌నాయక్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ మేరకు లింగగిరి గ్రామంలో పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు.

## ప్రశాంతంగా ముగిసిన పార్లమెంట్ ఎన్నికలు

### -కట్టుదిట్టమైన చర్యలు చేపట్టిన పోలీసులు

నల్లబెల్లి, మే 13, ప్రభాతవార్త



పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సోమవారం మండలంలో అన్ని గ్రామాలలో ప్రజలు తమ ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకున్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరకుండా ఎన్నికల అధికారులు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మండల కేంద్రంలోని 74వ బూత్‌లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, కాకతీయ విశ్వవిద్యాలయం మాజీ పాలక మండలి సభ్యుడు డాక్టర్ గుండాల మధన్‌కుమార్ బూత్ నెంబర్ 72లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలోని రుద్రగూడెం గ్రామంలోని పోలింగ్ కేంద్రాన్ని మాజీ కేంద్ర మంత్రి ప్రస్తుత మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి పోరిక బలరామ్‌నాయక్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి ఎన్నికల సరళిని అడిగి తెలుసుకున్నారు. మొత్తంగా గతంలో కంటే పార్లమెంట్ ఎన్నికల్లో మహిళలు అధిక సంఖ్యలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తంగా మండలంలోని అన్ని గ్రామాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా స్నేహ, శాంతియుతంగా వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు మండల ప్రలు ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## విడియోను పోస్టుచేసిన యువకునిపై కేసు నమోదు : ఎస్సై క్రాంతికిరణ్

నెల్లికుదురు, మే 13, ప్రభాతవార్త

మండలంలోని హెమ్లాతండా 160వ పోలింగ్ బూత్‌లో ఓటువేయడానికి వచ్చిన తండాకు చెందిన యువకుడు ఓటు వేసిన వీడియోను చిత్రీకరించి, సంబందిత వీడియోను సోషల్ మీడియాలో ప్రచారం చేశాడని సంబందిత పోలింగ్ బూత్ ప్రిసైడింగ్ అధికారి నాగరాజు ఫిర్యాదు మేరకు ఓ యువకునిపై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై క్రాంతికిరణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై విలేకరులతో మాట్లాడుతూ... హెమ్లాతండాకు చెందిన యువకుడు బానోతు బాలకృష్ణ అనే యువకుడు మద్యాహ్నం 2గంటల ప్రాంతంలో ఓటువేయడానికి వచ్చాడని, ఓటు వేసిన అనంతరం తాను ఓటు వేసిన వీడియో చిత్రీకరించి సోషల్‌మీడియాలో ప్రచారం చేశాడనే ఫిర్యాదు మేరకు ఎన్నికల నియమావళి అతిక్రమించినందున యువకునిపై కేసునమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## మండలంలో భారీ వర్షం తడిచిన వరి ధాన్యం

చెన్నారావుపేట, మే 13, ప్రభాతవార్త

మండలంలో కురిసిన అకాల భారీ వర్షంతో పంటలకు తీవ్ర నష్టాన్ని కలిగించింది. ఆదివారం సాయంత్రం నుండి మొదలైన ఈదురు గాలులు రాత్రికి కుండ పోత వర్షం కురిసింది. ఒక్కసారిగా అకాల భారీ వర్షం కురువడంతో పంటలు దెబ్బతిని రైతులు నష్టపోయారు. ప్రస్తుతం మండలంలో వరికోతలు యాసంగి వరికోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. మరోపక్షం రోజులు పూర్తయితే వరికోతలు పూర్తయ్యేవి. మండల కేంద్రం చెన్నారావుపేట, పాపయ్యపేట, ఎల్లాయిగూడెం, జల్లి, బోజెర్వు, అమీనాబాద్, అక్కల్‌చెడ తదితర గ్రామాల్లో రైతులు పంటలు కోసం ధాన్యాన్ని కల్లాలు కొనుగోలు కేంద్రాల్లో ఆరబోశారు. కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం కాంటాలకు సిద్ధంగా ఉంది. ఈ క్రమంలో రాత్రి కురిసిన అకాల భారీ వర్షంతో వరి ధాన్యం నీళ్లలో తడిచి ముద్దయింది. కళ్లాల్లోనే ధాన్యాన్ని కాపాడుకునేందుకు రైతులు పడరాన్ని పాట్లుపడ్డారు. పంటలు సాగు చేసి చేతికందే క్రమంలో ఇలా గాలివాన భీభత్సం సృష్టించడం రైతులను కోలుకోకుండా చేసింది. తడిచిన ధాన్యాన్ని తిరిగి రైతులు ఆరబెట్టుకునే పనిలో నిమగ్నమయ్యారు. మరికొన్ని గ్రామాల్లో వరి పంట నేలకొరిగింది. కాగా మొక్కజొన్న ధాన్యం సైతం వర్షానికి తడిచి ముద్దయిపోయింది. ఇప్పటికైనా ప్రకృతి



# నాయకులపై కోపంతో నోటు కాల్చిన బిఆర్ఎస్ నాయకుడు

చెన్నారావుపేట, మే 13, ప్రభాతవార్త

స్థానిక నాయకులపై కోపంతో ఓ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు కరెన్సీ నోటును కాల్చిన సంఘటన మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామంలో సోమవారం నెలకొంది. గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మంద జయ భర్త జనార్ధన్ బిఆర్ఎస్ పార్టీలో గ్రామ నాయకుడిగా కొనసాగుతున్నాడు. కాగా లోక్‌సభ ఎన్నికల ప్రచారం తదితర సమావేశాలలో తనకు సమాచారం ఇవ్వడం లేదని తనకు గుర్తింపు లేకుండా పోతుందంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా సామాన్య ఓటరు మాదిరిగానే తమ కుటుంబానికి రూపాయలు 200 ఇవ్వడంతో అసహనానికి లోనైన జనార్ధన్ అట్టి నోటును కాల్చి పాత్రికేయులకు చూపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంత పార్టీ నాయకులే తనను ఎన్నో ఇబ్బందులకు గురి చేశారన్నారు. సర్పంచ్ అయినప్పటికి తనకు విలువ కూడా ఇవ్వలేదన్నారు. పేదవాడిని దళితుడిని అయినందునే తనపట్ల వివక్షతను చూపాడన్నారు. స్థానిక గ్రామ నాయకులు



ఇందుకు కారణమన్నారు. దీనిపై గతంలో మండల స్థాయి మాజీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన ఎవరు పట్టించుకోలేదన్నారు. కేవలం స్థానిక నాయకులపై కోపంతోనే ఇలా చేయడం జరిగిందన్నారు. తమ పార్టీ నాయకుల అసమర్ధత, ఏకపక్ష నిర్ణయాల మూలంగానే పార్టీకి నష్టం వాటిల్లుతుందని ఇప్పటికైనా దీనిపై పార్టీ అధిష్టానం దృష్టిపెట్టి చర్యలు తీసుకోవాలన్నారు.

# గూడూరు మండలంలో పోలింగ్ ప్రశాంతం

## 72 శాతం పోలింగ్ నమోదు

*గూడూరు, మే 13, ప్రభాతవార్త*







మండలంలోని పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సోమవారం ప్రశాంతంగా జరిగింది. ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షం కారణంగా సోమవారం ఉదయం వాతావరణం చల్లగా మారడంతో ఉదయం నుండే ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. నిర్దేశించిన సమయానికి మండలంలోని 51 పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ ప్రక్రియ ప్రారంభం కాగా మధ్యాహ్నం వరకు సరాసరిన 50 శాతం పోలింగ్ నమోదైంది. ఆ తర్వాత కొన్ని గంటల పాటు పోలింగ్ మందకొడిగా కొనసాగగా సాయంత్రం మళ్లీ వేగం పుంజుకుంది. మొత్తానికి మండల వ్యాప్తంగా 34476 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నట్లుగా రాత్రి 8 గంటల వరకు అందిన అధికారిక సమాచారాన్ని బట్టి తెలిసింది. డిసిసి అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి, ఎమ్మెల్యే మురళీనాయక్‌లు మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించగా బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి మాలోతు కవిత కూడా కొన్ని గ్రామాలలో పర్యటించి పోలింగ్ సరళిని తెలుసుకున్నారు. మండలంలో అత్యధికంగా మదనాపురం గ్రామంలో 81.42 శాతం ఓటింగ్ నమోదైనట్లు తెలిసింది. ఇక్కడ 867 ఓట్లకు గాను 697 ఓట్లు పోలయ్యాయి. ఇక సమస్యాత్మక గ్రామంగా పోలీసులు గుర్తించిన గుండెంగ గ్రామంలోని ఒక బూత్‌లో 74 శాతం, మరో బూత్‌లో 77 శాతం ఓట్లు పోలైనట్లు తెలిసింది. అత్యల్పంగా గూడూరులోని 25వ బూత్‌లో (గ్రామపంచాయతి) 62 శాతం పోలింగ్ మాత్రమే జరిగినట్లు సమాచారం. పలు గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లకు శివారు గ్రామాల నుండి ఓటర్లు కాలినడకన, ట్రాక్టర్లు, ఆటోల ద్వారా చేరుకున్నారు. మండలంలోని మారుమూల అటవీ ప్రాంతంలో ఉన్న దొరవారితిమ్మాపురం ఆదివాసీ గ్రామం నుండి ఓటర్లు ట్రాక్టర్‌పై పది కిలోమీటర్ల దూరంలోని మట్టెవాడ గ్రామంలో గల పోలింగ్ కేంద్రానికి చేరుకొని తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పొనుగోడు పోలింగ్ కేంద్రం వద్ద సోమవారం ఉదయం పోలింగ్ ప్రక్రియ ప్రారంభమయ్యేటప్పటికే ఓటర్ల రద్దీ కనిపించింది. అనారోగ్యంతో ఉన్న ఓ మహిళ ఓటు వేసేందుకు వచ్చి క్యూలో నిలబడి సొమ్మసిల్లి పడిపోగా వెంటనే ఆమెను 108లో ఆసుపత్రికి తరలించారు. బొద్దుగొండ శివారు ఎర్రకుంటతండాలో జెడ్పీటీసి సుచిత్రబాలునాయక్ దంపతులు, మచ్చర్ల పోలింగ్ బూత్‌లో ఆ గ్రామానికి చెందిన జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడు జాటోతు హుసేన్‌నాయక్ కుటుంబ సమేతంగా ఓటు హక్కు వినియోగించుకున్నారు. అదేవిధంగా మండలంలోని బొల్లెపెల్లి గ్రామంలో ఎంపిపి బానోతు సుజాత, పిఎసిఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డిలు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మొత్తానికి మండల వ్యాప్తంగా పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది.

# పోలింగ్ సరళిని పరిశీలించిన ఎమ్మెల్యే

*గూడూరు, మే 13, ప్రభాతవార్త*



మండలంలోని పలు గ్రామాల్లో మానుకోట ఎమ్మెల్యే మురళీనాయక్ సోమవారం పర్యటించి ఆయా గ్రామాల్లో కొనసాగుతున్న పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఆయన వెంట డిసిసి అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి కూడా గ్రామాలను పర్యటించగా పలువురు స్థానిక నాయకులు వీరిని అనుసరించారు. మండలంలోని బొద్దుగొండ, అప్పరాజుపల్లి, గోవిందాపురం, గూడూరు, భూపతిపేట, వెంగంపేట, చిన్నఎల్లాపురం, తీగలవేణి, లక్ష్మీపురం, నాయకపల్లి గ్రామాలను సందర్శించిన ఎమ్మెల్యే అక్కడ ఓటర్లతో, కాంగ్రెస్ కార్యకర్తలతో మాట్లాడారు. ఓటర్లతో ఫోటోలు దిగి సందడి చేసారు. పూర్తి శాతం ఓటింగ్ జరిగే విధంగా కృషి చేయాలని ఆయన పార్టీ శ్రేణులను కోరారు.

# గుండెంగ పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఎస్పీ

*గూడూరు, మే 13, ప్రభాతవార్త*



పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియకు సంబంధించి సమస్యాత్మగా గ్రామంగా పోలీసులు గుర్తించిన మండలంలోని గుండెంగ గ్రామాన్ని సోమవారం ఉదయం జిల్లా ఎస్పీ రాంనాథ్ సుధీర్ కేకన్ ప్రత్యేకంగా సందర్శించారు. అక్కడ ఉన్న రెండు పోలింగ్ బూత్‌లలో కొనసాగుతున్న పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. అప్పటికే ఈ గ్రామంపై ప్రత్యేక ధృష్టిని సారించిన స్థానిక పోలీసలు గ్రామంలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించడంతో పాటు సిఆర్‌పిఎఫ్ ఫోర్స్‌ను గ్రామంలో ఏర్పాటు చేసారు. కాగా ఈ పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఎస్పీ స్థానిక పోలీసు అధికారులకు పలు సూచనలు జారీ చేసారు. మొత్తానికి ఆ గ్రామంలో కూడా నిర్దేశిత సమయంలో లోగానే పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.




# ఆదర్శ పోలింగ్ కేంద్రాల్లో తగ్గిన పోలింగ్‌శాతం

*గూడూరు, మే 13, ప్రభాతవార్త*

మండలంలోని మూడు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మాడల్ పోలింగ్ కేంద్రాల్లో పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌లో పోలింగ్‌శాతం తగ్గింది. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఈ పోలింగ్ కేంద్రాల్లో నమోదైన పోలింగ్‌శాతాన్ని పరిశీలిస్తే ఈ సారి చాల తక్కువ పోలింగ్ నమోదైనట్లు తెలిసింది. గూడూరు పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలోని గిరిజన బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 22వ పోలింగ్‌బూత్‌ను మహిళా మాడల్ పోలింగ్ బూత్‌గా ఏర్పాటు చేయగా అందులో గత అసెంబ్లీ ఎన్నికల్లో 74 శాతం ఓట్లు పోల్ కాగా ఈ పోలింగ్‌లో 66 శాతం పోలింగ్ మాత్రమే నమోదైనట్లు తెలిసింది. అదేవిధంగా గూడూరులోని గ్రామపంచాయతి కార్యాలయంలో ఏర్పాటు చేసిన 25వ పోలింగ్ బూత్‌ను ఆదర్శ పోలింగ్ బూత్‌గా తీర్చిదిద్దగా అందులో అసెంబ్లీ ఎన్నికల్లో 74శాతం ఓటింగ్ జరగగా సోమవారం 62శాతం పోలింగ్ మాత్రమే నమోదైనట్లు తెలిసింది. ఇక మండలంలోని తేజావత్‌రాంసింగ్ తండాలోని పోలింగ్‌స్టేషన్ యూత్ మాడల్ కేంద్రంగా గుర్తించగా అందులో 72 శాతం పోలింగ్ నమోదైంది. గత అసెంబ్లీ పోలింగ్‌శాతంత పోల్చి చూస్తే 15శాతం ఓటింగ్ తక్కువగా నమోదైంది.

# ఉరి వేసుకుని మహిళా ఆత్మహత్య

*భీమదేవరపల్లి ప్రభాతవార్త:*

రాంనగర్ గ్రామంలో చెట్టుకు ఉరివేసుకొని మహిళ ఆత్మహత్య సంఘటన చోటు చేసుకుంది. స్థానిక వంగర ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం రామ్ నగర్ గ్రామానికి చెందిన డప్పు రవి భార్య అయిన డప్పు శోభ గతంలో అనారోగ్యం భరించలేక పురుగుల మందు తాగడంతో శరీరంలో ఇన్ఫెక్షన్ జరిగి ఇబ్బంది పెట్టడంతో దీర్ఘకాలిక మందులు వాడడం వలన మానసికంగా బలహీనం చెంది సోమవారం ఉదయం వ్యవసాయ బాయి దగ్గరికి వెళ్లి చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుందని మృతురాలు కూతురు డప్పు స్వాతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. మృతురాలకు భర్త డప్పు రవి, కుమారుడు డప్పు ప్రవీణ్, కూతురు డప్పు స్వాతి ఉన్నారు.

# మండలంలో ప్రశాతంగా ముగిసిన పోలింగ్

*ఆత్మకూరు,మే13 ప్రభాతవార్త*

లోక్‌సభ ఎన్నికల పోలింగ్ మండలంలో ప్రశాతంగా ముగిసింది

ఈ సందర్భంగా ఓటర్లు ఓటు వేసేందుకు ఉత్సహంగా పోలింగ్ కేంద్రాలకు తరలించ్చి తమ ఓటు హక్కులను వినియోగించుకున్నారు.మండల వ్యాప్తింగా79,శాతం పోలింగ్ నామోదైనట్లు అధికారులు తెలిపారు.(కాంగ్రెస్,బిఆర్ఎస్ నాయకుల మధ్య ఘర్షణ)

లోక్‌సభ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఆత్మకూరు మండలం పెద్దాపూరు గ్రామంలో ఘర్షణ వాతవారణం నేలకోంది కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీల నాయకులు పరస్పరం దాడులకు దిగారు.ఈ దాడుల్లో ఇరు పార్టి నాయకుల్లో ఒకరిద్దరు స్వల్పంగా గాయపడినట్లు,రెండు పార్టి నాయకులు ఆత్మకూరు పోలీస్‌స్టేషన్ ఇరు పార్టిల నాయకులు ఫిర్యాదు చేసినట్లు,ఈ ఘర్షణపై విచారణ జరిపి కేసు నామోదు చేస్తామని సిఐ క్రాంతికుమార్ తెలిపారు.

# ఓటు హక్కును వినియోగించుకున్న భూక్య దంపతులు

*ములుగు, మే 13, ప్రభాతవార్త :*

భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును బిఆర్ఎస్ ములుగు నియో జకవర్గ నాయకులు భూక్య జంపన్న నాయక్ దంపతులు సోమవారం త స్వగ్రామమైన ములుగు మండలంలోని జగ్గన్నపేట గ్రామంలో వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనకు సమానత్వాన్ని చాటి చెప్పేదే ఓటు హక్కు అని, తన విలువైన ఓటును బాధ్యతగా, భారతదేశ పౌరునిగా ఓటును హక్కును వినియోగించుకున్నామని తెలిపారు.

# బారులు తీరిన ఓటర్లు

## నియోజక వర్గంలో 65 శాతం నమోదు
## ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు
## ప్రశాంతంగా పార్లమెంట్ ఎన్నికలు
## కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసిన పోలీసులు
## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ





*భూపాలపల్లి, మే13, ప్రభాతవార్త*

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా భూపాలపల్లి 108 నియోజక వర్గంలో సోమవారం జరిగిన పోలింగ్ ప్రశాంతంగా జరిగాయి. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు లేకుండా ఎన్నికలు సజావుగా జరిగాయి. భూపాల పల్లి నియోజక వర్గ పరిధిలో 65 శాతం పోలింగ్ నమోదు అయినట్లు కలెక్టర్ భవేశ్‌మిశ్రా ప్రకటించారు. తీవ్రవాద ప్రభావిత ప్రాంతమైన భూపాలపల్లి జిల్లాలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించగా గత 2019లో 62శాతం ఓటింగ్ నమోదు కాగా ఈ సారి 65 శాతంకు చేరుకుందన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు బారులుగా నిలిచారు. భూపాలపల్లి నియోజక వర్గ పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాల్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా, ఎస్పీ కిరణ్‌ఖరే, భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు, ఎంఎల్‌సి, తెలంగాణ రాష్ట్ర తొలి శాసనసభాపతి సిరికొండ మదుసూదనాచారి, మాజీ ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, మాజీ తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల సంస్థ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి తదితరులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. భూపాలపల్లి నియోజక వర్గంలోని పోలింగ్ కేంద్రాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయగా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగలేదు. పోలింగ్ కేంద్రాల వద్ద విస్తృత ఏర్పాట్లు చేశారు. భూపాలపల్లి నియోజక వర్గ పరిధిలో 2245 మందికి పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పించగా 1949 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. భూపాలపల్లి నియోజక వర్గంలో 276752 మంది ఓటర్లు ఉండగా అందులో 140238 మంది మహిళా ఓటర్లు, 136507 మంది పురుష ఓటర్లు, ఏడుగురు థర్డ్ జండర్లు, 194 మంది సర్వీస్ ఓటర్లు ఉండగా 65 శాతం మంది తమ ఓటును వేయటం జరిగింది. జిల్లా కేంద్రంలోని మంజూర్‌నగర్ పోలింగ్ కేంద్రం 79లో కలెక్టర్ భవేశ్‌మిశ్రా, ఎస్పీ కిరణ్‌ఖరే దంపతులు పట్టణంలోని కుందయ్యపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పోలింగ్ కేంద్రంలో, భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు గణపురం మండలంలోని బుద్దారం ప్రభుత్వ పాఠశాల పోలింగ్ స్టేషన్ 216లో ఓటు హక్కును వినియో గించుకున్నారు. అదే విధంగా భూపాలపల్లి మాజీ ఎంఎల్ఎ గండ్ర వెంకట రమణారెడ్డి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రంలో, పట్టణంలోని తేజస్విని జూనియర్ కాలేజి బూత్ నెంబర్ 43లో ఎంఎల్‌సి సిరికొండ మదుసూదనాచారి, యువజన నాయకుడు సిరికొండ ప్రశాంత్, గొర్లవీడులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలోని పోలింగ్ కేంద్రంలో కేతిరెడ్డి వాసుదేవరెడ్డి తమ ఓటు హక్కును వినియో గించు కున్నారు. లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఎస్పీ కిరణ్‌ఖరే జిల్లా కేంద్రం లోని పలు పోలింగ్ కేంద్రాలతో పాటు ఘణపురం, రేగొండ, చిట్యాలలోని వివిధ పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.

# బైక్‌ను ఢీకొట్టిన ఆర్‌టీసీ గరుడ బస్సు

మొదటి పేజీ తరువాయి :

మండల కేంద్రంలోని హెచ్‌పీ పెట్రోల్ బంక్ సమీపంలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... వరంగల్ ఎస్ఆర్ఆర్ తోటకు చెందిన తెలుకలపల్లి రవీందర్ (35) తన భార్య జ్యోతి(30), కుమారుడు భావేష్(10)లతో కలిసి హైదరాబాద్ నుంచి తన టీఎస్ 30బి 2801నంబరుగల స్కూటీపై వస్తున్నాడు. ఇదే క్రమంలో మండలకేంద్రంలోని హెచ్‌పీ పెట్రోల్ బంకు సమీపంలో గల మొబైల్ టిఫిన్‌సెంటర్ వద్ద ఆగి టిఫిన్ చేస్తున్నారు. అదేసమయంలో హైదరాబాద్ నుంచి వరంగల్ వెళ్లుతున్న వరంగల్-1 డిపోకు చెందిన టీఎస్ 09 జడ్







8051నంబరుగల గరుడ బస్సు అతివేగంగా వచ్చి టిఫిన్ చేస్తున్న వారిపై నుంచి దూసుకపోవడంతోపాటు టిఫిన్‌సెంటర్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో జ్యోతి అక్కడికక్కడే దుర్మరణం చెందగా రవీందర్, అతని కుమారుడు భావేష్ తవ్రంగా గాయపడ్డారు. దీంతోస్థానికులు చికిత్స నిమిత్తం వారిని జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించగా మెరుగైన చికిత్సకోసం వరంగల్ ఎంజీఎంకు తరలించే క్రమంలో వారు ఇద్దరు మృతిచెందారు. అదేవిధంగా సోమయ్యకుంట తండాకు చెందిన టిఫిన్‌సెంటర్ నిర్వాహకులు నునావత్ సంతోష్‌కుమార్, శ్రీకాంత్‌లకు గాయాలు కాగా, చికిత్సనిమిత్తం వారిని హైదరాబాద్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ నరేష్‌యాదవ్ సంఘటన స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌కు అంతరాయం వాటిల్లకుండా చర్యలు తీసుకొని కేసునమోదు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఎన్‌హెచ్ 163 హైదరాబాద్-భూపాలపట్నం రోడ్డుపై మొబైల్ టిఫిన్ సెంటర్లు నెలకొల్పడంతో జనాలు గుమ్మిగూడి వాహనాలు పార్కుచేయడంతో తరుచూ ప్రమాదాలు జరుగు తున్నాయని, దీనిపై పోలీసు అధి కారులు స్పందించి చర్యలు తీసు కోవాలని కోరుతున్నారు. కాగా, ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన భర్త రవీందర్‌తోపాటు భార్య జ్యోతి, కుమారుడు భావేష్ మృతి చెందడంతో అక్కడి స్థానికులు కంట తడిపెట్టారు.





## ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి

*పర్వతగిరి, మే 13, ప్రభాతవార్త*

పర్వతగిరిలోని 265 బూత్‌లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆయన సతీమణి ఉషాదయాకర్‌తో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఓటును వినియోగించుకొని సరైన నాయకులను ఎన్నుకోవాలని, ఓటు హక్కు ప్రజాస్వామ్యం మనకందించిన విలువైన ఆయుదమని ఆయన పేర్కొన్నారు. ఆయనతో పాటు బిఆర్ఎస్, నాయకులు, కార్యకర్తలు ఓటింగ్‌లో పాల్గొన్నారు.



# ప్రతి ఓటరు ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని సంరక్షించాలి

మొదటి పేజీ తరువాయి :



ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య ఎన్నికలో మనమంతా భాగ స్వామ్యం కావాలని, ప్రతి ఒక్క ఓటరు ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని సంర క్షించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. సోమవారం లోక్‌సభ ఎన్నికల పోలింగ్ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య వరంగల్ పశ్చిమ అసెంబ్లీ సెగ్మెంట్‌లోని హంటర్ రోడ్‌లోగల ప్రభుతవ్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...లోక్‌సభ ఎన్నికల పోలింగ్ సజావుగా జరిగినవని ఓటు హక్కును తాను బాధ్యతగా వినియోగించుకోవడం జరిగిందని తెలి పారు. అనంతరం పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాట్లను పరిశీలించి అధిక రులకు పలు సూచనలు అంధించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల కోసం అవ సరమైన అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశామని, ప్రజలు తమకు అందించిన పోలింగ్ స్లిప్పులతో పాటు ఓటర్ ఐడి కార్డు, ప్రభుత్వం జారీ చేసిన 12 గుర్తింపు కార్డులలో ఏదైనా ఒక గుర్తింపు కార్డు తీసుకొని వచ్చి పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.

## ఓటుహక్కును వినియోగించుకున్న జిల్లా ఎన్నికల అధికారి, ఎస్పి

*మహబూబాబాద్,మే13,ప్రభాతవార్త*





పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా సోమవారం జిల్లా ఎన్నికల అధికారి, ఎస్పిలు తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకున్నారు. ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ స్థానిక ఎఫ్ఆర్వో పోలింగ్ బూత్‌లో ఓటుహక్కును వినియోగించుకున్నారు. జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్ స్థానిక జిల్లా బాలికోన్నత పాఠశాలలో ఓటుహక్కును వినియోగించు కున్నారు. అదేవిధంగా డిఎస్పి తిరుపతిరావు, సిఐ దేవేందర్‌లు తమ ఓటు హక్కును విని యోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓటుహక్కు కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా 144సెక్షన్ అమలు చేశామని తెలిపారు.

# డిఎంహెచ్‌ఓ అకస్మిక తనిఖి

*ప్రభాతవార్త కన్నాయిగూడెం*

మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ములుగు డిఎంహెచ్‌ఓ అలెం అప్పయ్య అకస్మికంగా తఖికి చేసారు.రికార్డులను పరిసిలిసంచారు.అనంతరం అయన మాట్లాడుతూ డాక్టర్‌లు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంనకు వచ్చిన గర్భిణి మహిళను పరిక్షించి రెండవ కాన్పు గురించి తగు జాగ్రత్తలు సూచనలు చేసారు.పార్లమెంటు ఎన్నికల పొలింగ్ కేంద్రాలలో ఎర్పాటు చేసినా ఫస్ట్ ఎయిడ్ సెంటర్ పని తీరును చరవాణి ద్వారా డాక్టర్ అభినవ్‌ని అడిగితెలుకోని అభిఉందించారు..

